


## పారిశుధ్య పనుల పరిశీలనలో కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, అక్టోబరు 19, ప్రభాతవార్త:** నగరపాలక సంస్థ పరిధిలోని ప్రతి రోజు జరుగుతున్న పారిశుధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా వివిధ ప్రాంతాలలో జరుగుతున్న పనులను కమిషనర్ డి.హరిత బుధవారం ఉదయం పరిశీలించారు. స్థానిక 1వ డివిజన్‌లోని దొర తోపు ఎస్టీ కాలనీ ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడిన కమిషనర్ చెత్త సేకరణ, వాహనాలకు తడి, పొడి వ్యర్థాలను విడివిడిగా అందించాలని సూచించారు. ప్రతి ఇంటికి డస్ట్‌బిన్‌లు అందజేశారా అని స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలను, కవర్లను డ్రైను కాలువల్లో వేయొద్దని, బహిరంగ ప్రదేశాల్లో చెత్తను పారబోస్తే జరిమానాలు విధిస్తామని కమిషనర్ హెచ్చరించారు. ఇప్పటికీ ఆధార్ ధ్రువీకరణ పత్రాలు ఎక్కువ మందికి లేని కారణంగా వివిధ సంక్షేమ పథకాలకు దూరమవుతున్నారని, వెంటనే స్థానికులకు ఆధార్ నమోదు చేయించాలని సూచించారు. కొన్ని గృహాలకు విద్యుత్ సరఫరా లైన్ లేదని తెలుసుకున్న కమిషనర్ విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి త్వరితగతిన కనెక్షన్లు అందించాలని సూచించారు. అనంతరం స్థానిక 16వ డివిజన్ బాలాజీనగర్‌లో పారిశుధ్య నిర్వహణ పనులను కమిషనర్ పర్యవేక్షించి వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అధికారులకు వివిధ సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో 1, 16వ డివిజన్ కార్పొరేటర్లు నాగరాజు, వేనాటి శ్రీకాంత్‌రెడ్డి, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్, ఇంజనీరింగ్ విభాగం ఎస్‌ఈ సంపత్‌కుమార్, ఈఈ సంజయ్, డిఈ సురేష్, ఎస్‌ఈ చాణక్య, శానిటరీ విభాగం అధికారులు, సిబ్బంది, సచివాలయం శానిటరీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## కస్తూరిదేవి స్కూల్ విచారణ కమిటీ పునరుద్దరించాలంటూ వినతి



**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 19 ప్రభాతవార్త** నెల్లూరులోని కస్తూరీదేవీ బాలికా విద్యాలయం వ్యవహారాలపై జేసీ చైర్మన్‌గా ప్రభుత్వం వేసిన విచారణాకమిటీని పునరుద్దరించాలని కోరుతూ సామాజిక ఉద్యమ కార్యకర్త డాక్టర్ వసుంధర బుధవారం కలెక్టర్ కేవీఎన్‌చక్రధర్‌బాబుకు వినతిపత్రం అందజేశారు. కస్తూరీదేవీ విద్యాలయ భూములు ఆక్రమణలకు గురికావడం.. విద్యేతర వాణిజ్య సముదాయాలకు అన్యాక్రాంతం చేయడం..సీఎస్‌ఆర్ పేరుతో అభివృద్ధి చేస్తామని విద్యాలయాన్ని కొంతమంది తమ చెప్పుచేతలలో పెట్టుకోవడం..విద్యాసంస్థల ఆస్తులు, కస్తూరీదేవీ బాలికా విద్యాలయం పరిరక్షణ కోసం ఐదేళ్లుగా చేస్తున్న ఉద్యమం గురించి..కలెక్టర్‌కు వివరించిన ఆమె ఇందుకు సంబంధించి జేసీ చైర్మన్‌గా ప్రభుత్వం వేసిన విచారణా కమిటీని పునరుద్దరించాలని కోరారు. విద్యాసంస్థ నిర్వహణ, రికార్డులు, బ్యాంక్ నిల్వలు, ఖర్చులు, ఆక్రమణలు తదితర అంశాలపై విచారణ పూర్తిచేసి నెల రోజుల్లో నివేదిక ఇవ్వాలని అప్పట్లో ప్రభుత్వం ఆదేశించగా కొంతమంది కోర్టుకు వెళ్ళి స్టేఆర్డర్ తెచ్చారని కలెక్టర్‌కు వివరించిన డాక్టర్ వసుంధర తిరిగి ఆ కమిటీని పునరుద్దరించాలని..పొణకా కనకమ్మ త్యాగాన్ని, సేవలను, కృషిని గుర్తించి కస్తూరీదేవీ విద్యాలయానికి పూర్వవైభవం తీసుకురావాలన్నారు. అలాగే విద్యాలయ ఆవరణంలో మహిళా నైపుణ్య విశ్వవిద్యాలయం ఏర్పాటుచేయాలని, నెల్లూరు నగరంలో పొనకా కనకమ్మ విగ్రహం ప్రతిష్టించాలని ఆమె ఈ సందర్భంగా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు.

## వెంటనే పక్కా గృహాలు స్వాధీనపరచాలి

**నెల్లూరు టౌన్, అక్టోబరు 19, ప్రభాతవార్త:** టిడ్కో పక్కా గహాలకు అన్ని మౌలిక వసతులు కల్పించి వెంటనే తమకు స్వాధీనపరచాలని, అలాగైతేనే తాము అంగీకారం తెలుపుతామని లబ్దిదారులు అధికారులకు స్పష్టం చేశారు. పక్కా గృహాల కోసం వడ్డీలకు అప్పు చేసి ఇప్పటికే డిపాజిట్లు కట్టి ఉన్నామని, వీటికి ప్రతి నెల వడ్డీలు కట్టలేక అప్పులు పేర్కొని పోయి ఉన్నాయని, అరకొర వసతులు ఉన్న ఈ పక్కా గృహాల్లో తాము స్వాధీనపరచుకుని వీటికి బ్యాంకర్లకు ప్రతి నెలా ఈఎంఐలు కట్టలేక బయట అద్దెలు చెల్లించలేక సతమతమయ్యే కంటే పక్కా గృహాలను వదులుకోవడమే మేలని పలువురు లబ్దిదారులు అధికారులకు స్పష్టం చేశారు. బుధవారం నెల్లూరు నగరంలోని శివం హోటల్‌లో అధికారులకు పక్కా గృహాల లబ్దిదారులకు జరిగిన ఇష్టాగోష్టిలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మిషన్ రాష్ట్ర మేనేజింగ్ డైరెక్టర్ వి.విజయలక్ష్మి ఈ సమావేశానికి హాజరయ్యారు.

జిల్లాలో పక్కా గృహాలను స్వాధీనం చేసుకునేందుకు ఇష్టపడని, లబ్దిదారులను సేకరించి వీరందరితో అధికారుల సమావేశం జరిగింది. పక్కా గృహాల్లో ప్రధానంగా నీటి వసతితో సహా అన్ని సౌకర్యాలు కల్పిస్తే పక్కా గృహాలు స్వాధీనం చేసుకుని నెల నెల ఈఎంఐలు కట్టుకునేందుకు తమకు ఎలాంటి అభ్యంతరం లేదని, అలా చేస్తేనే తాము ఇళ్లను స్వాధీనపరచుకుంటామని లబ్దిదారులు స్పష్టం చేశారు. అనంతరం పట్టణ పేదరిక నిర్మూలన సంస్థలోని వివిధ విభాగాల అధికారులు, సిబ్బందితో మేనేజింగ్ డైరెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించి శాఖపరమైన పలు అంశాలపై చర్చ నిర్వహించారు. ఈ సమావేశానికి మెప్మా జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ డి.రవీంద్ర, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మిషన్ రాష్ట్ర ఏఎంఎం ఆదినారాయణ, ఏఎండి రమేష్, బ్యాంకర్ల కోఆర్డినేటర్ చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూశాఖలో 47 మందికి పదోన్నతి

**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 19 ప్రభాతవార్త** రెవెన్యూశాఖలో 47 మందికి పదోన్నతి లభించింది. ఉమ్మడి నెల్లూరుజిల్లాలో సీనియర్ అసిస్టెంట్లుగా..మండల రెవెన్యూ ఇన్స్‌పెక్టర్లుగా పనిచేస్తున్న 47 మందికి డిప్యూటీ తహసీల్దార్లు (రీ-సర్వే) గా పదోన్నతి లభించింది. పదోన్నతి పొందిన వీరికి కౌన్సిలింగ్ ప్రక్రియ నిర్వహించి మండలాలను కేటాయించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాథ్, డిఆర్వో వెంకటనారాయణమ్మలు కౌన్సిలింగ్ ప్రక్రియ నిర్వహించి పదోన్నతి పొందిన 47 మందికి మండలాలు కేటాయించడం గమనార్హం. ఇందులో భాగంగా అబ్దుల్‌ఖాదర్ (నెల్లూరుసిటీ), సాదీరా (నెల్లూరురూరల్), జి.రవికుమార్ (ఇందుకూరుపేట), హజరత్‌బాబు (వెంకటాచలం), లక్ష్మీచైతన్యమ్మ (తోటపల్లిగూడూరు), భాగ్యలక్ష్మి (ముత్తుకూరు), ఆషర్ (పొదలకూరు), వై.అశోక్‌కుమార్ (రాపూరు), వై.గీతాదేవి (కోవూరు), జి.మల్లికార్జున (కొడవలూరు), అజీజుల్లాఖాన్ (విడవలూరు), ఎం.విజయమ్మ (బుచ్చిరెడ్డిపాలెం), శ్రీకాంత్‌రెడ్డి (మనుబోలు), సుజిత (ఆత్మకూరు), కామాక్షి (కలువాయి), గిరీష్ (చేజర్ల), వెంకటనాగలక్ష్మి (అనంతసాగరం), కే.సతీష్‌కుమార్ (ఏఎస్‌పేట), బీవీప్రవీణ్‌కుమార్ (సంగం), చెంగలరాణి (వింజమూరు), అరుణ్‌కుమార్ (సీతారాంపురం), కరిమున్నాసాబేగం (ఉదయగిరి), అశోక్‌వర్ధన్ (మర్రిపాడు), ఉరూస్ (కావలి), సైమన్‌బాబు (అల్లూరు), ప్రవీణ్ (దగదర్తి), స్వర్ణలత (బోగోలు), శ్యామ్‌సన్ (కొండాపురం), మంజులాదేవి (జలదంకి), ప్రసూన (వరికుంటపాడు), కవిత (దుత్తలూరు), విజయ్‌కుమార్ (కలిగిరి), సురేంద్ర (గూడూరు), శ్రీనివాసులు (చిల్లకూరు), రఫీ (వాకాడు), ఆశాజ్యోతి (కోట), నిరంజన్‌బాబు (చిట్టమూరు), చైతన్య (బాలాయపల్లి), ఆర్‌వీప్రసాద్ (సైదాపురం), గణేష్ (డక్కిలి), మంజుల (వెంకటగిరి), ప్రభాకర్‌రావు (నాయుడుపేట), మధుసూధన్‌రాజు (ఓజిలి), సతీష్‌కుమార్ (దొరవారిసత్రం), మాదవి (పెళ్లకూరు), మల్లికార్జున (సూళ్ళూరుపేట), అనిత (తడ)లు డిప్యూటీ తహసీల్దార్లుగా పదోన్నతి పొంది ఆయా మండలాలలో నియమితులయ్యారు.

## దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేయాలి



**నెల్లూరుటౌన్, అక్టోబరు 19 ప్రభాతవార్త** ఎస్సీ వర్గానికి చెందిన హరికుమార్‌పై మంగళవారం రాత్రి మారణాయుధాలతో హత్యాయత్నానికి పాల్పడిని వ్యక్తులను వెంటనే అరెస్టు చేయాలని మాలమహానాడు జిల్లా నాయకులు వి.వెంకటరమణ,అరుణాకృపాకర్,రవిచంద్రలు డిమాండ్ చేశారు.నెల్లూరునగరంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నెల్లూరులో హత్యా సంస కృతిని తీసుకువచ్చే విథంగా దాడి సంఘటన జరిగిందని దళితులపై ఇలాంటి దాడులు తగదన్నారు.హరికుమార్‌పై దాడికి పాల్పడ్డ వారిని కఠినంగా శిక్షించాలన్నారు.

పోలీసులు ఈకేసు దర్యాప్తును సీరియస్‌గా తీసుకుని బాధితునికి న్యాయం చేయాలన్నారు.హరికుమార్ ఇచ్చిన వాగ్మూలం ప్రకారం నిందితులైన మాజీ కార్పోరేటర్ రాజనాయుడు,పెంచలనాయుడు,వడ్లమూడి రమేష్,జలదంకి సుధాకర్,షాబీర్‌భాషాలను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.ఈసమావేశంలో పెంచలయ్య,రాజు,లీలామెహన్,నాగేంద్ర తదితరులు ఉన్నారు.

## కలెక్టర్‌తో ఆత్మకూరు ఎమ్మెల్యే బేటీ



**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 19 ప్రభాతవార్త** ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి బుధవారం జిల్లా కలెక్టర్ కేవీఎన్‌చక్రధర్‌బాబును కలిశారు. ఈ సందర్భంగా ఆయన నియోజకవర్గంలోని పలు సమస్యలపై కలెక్టర్‌తో చర్చించారు. అదేవిధంగా గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో తన దృష్టికి వచ్చిన సమస్యలను కలెక్టర్‌తో పేర్కొన్న ఎమ్మెల్యే ఆయా సమస్యలను పరిష్కరించాలని కోరారు.

# కుటుంబ ఆరోగ్యం-సంక్షేమాలపై ప్రత్యేకదృష్టి



**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 19 ప్రభాతవార్త** జిల్లాలో కుటుంబ ఆరోగ్యం-సంక్షేమాలపై ప్రత్యేకదృష్టి సారించి మరింత మెరుగ్గా పనిచేయాలని కలెక్టర్ వైద్యఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో వైద్యఆరోగ్యశాఖ-స్త్రీశిశు సంక్షేమ శాఖల అధికారులతో సమావేశమైన ఆయన కాలానుగుణంగా వచ్చే వ్యాధులు, ప్రభుత్వ ఆసుపత్రులలో కాన్పులు, జననాల నమోదు, బిడ్డ బిడ్డకూ అంతరం. పాఠశాల విద్యార్థులకు ఆరోగ్యపరీక్షలు, జ్వరాల సర్వే తదితరాలపై సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యఆరోగ్యశాఖ-స్త్రీశిశు సంక్షేమశాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి మెరుగైన ఫలితాలు సాధించాలన్నారు. కాలానుగుణంగా వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలన్న ఆయన ఆయా సీజనల్‌వ్యాధులపై ప్రజలకు సంపూర్ణ అవగాహన కల్పించాలన్నారు. ఎక్కడైనా అనుమానాస్పద కేసులు వుంటే తక్షణమే స్పందించి చర్యలు చేపట్టాలన్న కలెక్టర్ ప్రతి శుక్రవారం విధిగా డ్రైడే పాటించాలన్నారు. అన్ని గ్రామాలలో ఇంటింటికీ తిరిగి డ్రైడే ప్రాముఖ్యతను తెలియజేయాలన్న ఆయన ఇక జ్వరాల సర్వే పక్కాగా చేయాలని గుర్తించిన కేసులకు సంబంధించి శ్యాంపిల్స్ సేకరించాలన్నారు. గుర్తించిన జ్వరాలకు సకాలంలో చికిత్స అందించాలన్న ఆయన జబ్బు వస్తే నయం చేయడంకంటే ముందే దాన్ని నివారించే ప్రయత్నాలు చేయాలన్నారు. ప్రతి ఆసుపత్రిలోనై అన్ని రకాల మౌళిక సదుపాయాలను కల్పించడంతోపాటు ప్రత్యేక నియామకాల ద్వారా అవసరమైనంత మేర సిబ్బందిని నియమించడం జరిగిందన్న చక్రధర్‌బాబు ఈ నేపధ్యంలో సిబ్బంది లేరని..సౌకర్యాలు లేవని చెప్పవద్దన్నారు. ఇక మాతాశిశుమరణాలు సంబవించకుండా చర్యలు తీసుకోవాలన్న ఆయన కిశోర బాలికా కార్యక్రమంపై మరింత అవగాహన కల్పించాలన్నారు. పిల్లలో పోషకాహారలోపం, బాలికల్లో రక్తహీనత లేకుండా చూడాలన్న చక్రధర్‌బాబు పౌష్టికాహారం లోపం వున్న పిల్లలను గుర్తించి వెంటనే వారికి సరైన పోషకాహారం అందించాలన్నారు. బిడ్డ బిడ్డకు అంతరం వుండేలా మహిళలను చైతన్యపరచాలన్న ఆయన గర్బధారణ సమయంలో తల్లులకు సరైన పౌష్టికాహారం అందజేయాలన్నారు. ప్రతి పీహెచ్‌సీలో నెలకు కనీసం ఐదు కాన్పులు జరగాలని, 24 గంటలూ పనిచేసే ఆసుపత్రులలో కనీసం నెలకు 10 ప్రసవాలు జరగాలన్న ఆయన పక్కా ప్రణాళికతో ప్రభుత్వ ఆసుపత్రులలో కాన్పులు ప్రోత్సహించాలన్నారు. కౌమార విదయ ద్వారా బాల్యవివాహాలను అరికట్టాలన్నారు. వచ్చే వారమంతా ఒక షెడ్యూల్ తయారు చేసుకోవాలన్న ఆయన అన్ని ప్రభుత్వ ఆసుపత్రులు, అంగన్‌వాడీ కేంద్రాలు, హాస్టళ్ళను సందర్శించి విద్యార్థులకు కంటివెలుగు, టీకాలు తదితర ఆరోగ్య సంబంధమైన అంశాలపై పర్యవేక్షించాలన్నారు. అవసరమైన సమయంలో 104 సేవలను వినియోగించుకోవాలన్న ఆయన మహిళలు, వృద్దులు, పిల్లల సంక్షేమంపై ప్రత్యేకశ్రద్ధ వహించాలన్నారు. వైఎస్ఆర్ గ్రామ ఆరోగ్య క్లినిక్కులు ఈనెల 21ను ప్రారంభం కానున్నాయన్న కలెక్టర్ వాటికి 104 వాహనాలను అనుసంధానం చేయాలని, ప్రతిరోజూ ప్రజలకు అందుబాటులో వుంటూ వైద్యసేవలందించాలన్నారు. ఇక డిసెంబర్‌లోగా అన్ని గ్రామ ఆరోగ్యకేంద్రాల భవనాలు పూర్తి చేయాలన్న ఆయన డిసెంబర్ నుండి ప్రైవేట్ భవనాలకు అద్దె చెల్లించడం జరగదన్నారు. నెల్లూరు నగర కమీషనర్ హరిత, డిఎంహెచ్ఓ పెంచలయ్య, డీసీహెచ్ఎస్ డాక్టర్ రమేష్‌నాథ్, జిల్లా మలేరియా అధికారి హుస్సే నమ్మ, జీజీహెచ్ సూపరెండెంట్ డాక్టర్ సిద్దా నాయక్, ఏసీ సుబ్బారెడ్డి మెడికల్ కాలేజీ ప్రిన్స్‌పాల్ మురళీకృష్ణ, డిప్యూటీ డిఎంహెచ్ఓ ప్రియంవద, హెల్త్‌ఆఫీసర్ వెంకటరమణ పాల్గొన్నారు.

## వైకాపా నేత రామమోహన్‌రెడ్డిని పరామర్శించిన మంత్రి



**మనుబోలు, అక్టోబరు 19 ప్రభాతవార్త** మండలంలోని బద్దెవోలు గ్రామ వైసిపి నాయకుడు పిన్నెలపూడి రామమోహన్‌రెడ్డిని బుధవారం ఉదయం రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పరామర్శించారు. రామమోహన్‌రెడ్డి మాతృమూర్తి తీవ్ర అనారోగ్యంతో చనిపోయారు. ఈ నేపధ్యంలో మంత్రి సమాచారం తెలుసుకొని రామమోహన్‌రెడ్డి నివాసానికి విచ్చేసి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రామమోహన్‌రెడ్డిని పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట సర్పంచ్ ఉగ్గుమూడి శశికుమార్‌రెడ్డి, పిడూరుపాళెం వైసిపి నాయకులు ఏడెం మల్లికార్జునరెడ్డి, ఉగ్గుమూడి గోపిరెడ్డి, కటోపల్లి వైసిపి నాయకులు గుండాల ఆదినారాయణ, వెంకన్నపాళెం వైసిపి నాయకులు అడపాల శివకుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బెల్ట్‌షాపు నిర్వాహకుడికి 30 వేలు జరిమానా



**సంగం అక్టోబర్ 19 ప్రభాతవార్త** సంగం మండలం వంగల్లు గ్రామానికి చెందిన పెనుబాకల మహేష్ అనే వ్యక్తి బెల్ట్‌షాపు నిర్వహిస్తుండగా బుచ్చిరెడ్డిపాళెం సెబ్ స్టేషన్ నందు కేసు నమోదు చేయడం జరిగిందని సెబ్ సిఐ సూర్యనారాయణ తెలిపారు. కేసు కన్నా ముందు మహేష్ తహసిల్దారు వద్ద బైండవర్ చేయడం జరిగిందని, బైండవర్ ఉల్లఘించి బెల్ట్‌షాపు కేసులో ఇన్‌వాలువు అయినందుకు సంగం తహసిల్దారు పెనుబాలక మహేష్ 30 వేలు చలానా రూపంలో ప్రభుత్వానికి జరిమానా చెల్లించినట్లు తెలిపారు.

## భవన నిర్మాణ కార్మికులకు ఇవ్వాల్సిన బెనిఫిట్స్ ఇవ్వాలి



**కావలి రూరల్, అక్టోబరు 19 ప్రభాతవార్త** భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ఇచ్చే బెనిఫిట్స్‌ను వెంటనే భవన నిర్మాణ కార్మికులకు అందించాలని నేతలు డిమాండ్ చేశారు.స్త్రీ విముక్తి సంఘటన, ఆంధ్రప్రదేశ్ రైతు కూలి సంఘం, ఎఐఎఫ్‌టియు సంఘాల ఆధ్వర్యంలో బుధవారం కావలి ఆర్డీవో కార్యాలయ ఆవరణలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.కార్యాలయ సూపరింటెండెంట్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం స్త్రీ విముక్తి సంఘటన జిల్లా కార్యవర్గ సభ్యురాలు ఎల్.శ్యామల, ఆంధ్రప్రదేశ్ రైతు కూలి సంఘం నాయకులు కె.బాబు, ఎఐఎఫ్‌టియు జిల్లా నాయకులు ఎల్.లక్ష్మీరెడ్డిలు మాట్లాడారు.భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ఇచ్చే బెనిఫిట్స్ వారికి ఇవ్వకుండా గత నాలుగైదు సంవత్సరాల నుండి పెండింగ్‌లో పెట్టారన్నారు. కరోనా లాక్‌డౌన్ కాలంలో కానీ, ఆ తర్వాత కానీ భవన నిర్మాణ కార్మికులకు సరిగా పని దొరకక చిన్నచిన్న పనులు చేసుకుంటూ బతుకుతున్నారన్నారు. వెంటనే పెండింగ్స్‌లో వున్న బెనిఫిట్స్‌ను చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కె.వీరమ్మ, కె.సుగుణ, కె.రమణమ్మ, కె.నరసమ్మ, రాములమ్మ, యానాదమ్మ, జయమ్మ, పి.చిట్టెమ్మ తదితరులు పాల్గొన్నారు.

## విడవలూరులో జడ్‌పి సిఇఒ సమీక్ష



**విడవలూరు అక్టోబర్ 19 ప్రభాతవార్త** విడవలూరు ఎంపిడిఒ కార్యాలయంలో జడ్‌పిసిఇఓ చిరంజీవి బుధవారం బిఎల్‌ఒలు,ప్రజాప్రతినిదులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు సచివాలయాలు ఆర్‌బికె ,విలేజి హెల్త్‌క్లినిక్,భవన నిర్మాణాలను త్వరతిగతిన ప్రారంభించాలని కోరారు. అలాగే బిఎల్‌ఒలు,ఓటర్ల నమోదు ప్రక్రియలో భాగంగా ఆదార్ అనుసంధానం చేయాలని కోరారు.ఈకార్యక్రమంలో తహసిల్దారు చంద్రశేఖర్,ఎంపిడిఒ సుబ్రమణ్యం అధికారులు పాల్గోన్నారు.

# ప్రజా సమస్యల సత్వర పరిష్కారమే గడపగడపకు మన ప్రభుత్వం



**అనంతసాగరం,అక్టోబర్19,ప్రభాతవార్త:** ప్రజల సమస్యల సత్వర పరిష్కారానికే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారని ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రమైన అనంతసాగరంలోని బొమ్మవరం గ్రామంలో బుధవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. తొలుత మండల వైసిపి బూత్‌కన్వీనర్ అక్కలరెడ్డి అంకిరెడ్డి, ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. గ్రామంలోని సమస్యల గురించి ఆయన శాసనసభ్యులకు వివరించారు. అనంతరం ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి ఇంటింటికి వెళ్ళి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని మహిళలను అడిగి తెలుసుకొని సంక్షేమ పథకాల బ్రోచర్లను ప్రజలకు అందజేశారు. అనంతరం సచివాలయంలో ఏర్పాటు చేసిన రివ్యూ లో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి మాట ఆలడుతూ సమస్యలను పరిష్కరించేందుకు ప్రతి గడపకు వస్తున్నామని, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రనభుత్వ సంక్షేమపథకాలు అందిస్తున్నామన్నారు. సమస్యలను అధికారుల దృష్టికి తెస్తే వాటిపై ప్రత్యేక సమీక్ష నిర్వహించి సత్వరమే పరిష్కరిస్తామన్నారు. అధికారులు కూడా ప్రజల వద్దకు వెళ్ళి వారి సమస్యలను తెలుసుకోవాలని ఎప్పటికప్పుడు పరిష్కరించేలా కృషి చేయాలన్నారు. గ్రామ వాలంటీర్లు వారికి కేటాయించిన ఇళ్ళలోని వారిని నిత్యం కలిసి సమస్యలను తెలుసుకొని అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం ప్రనజలకు అండగా ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో జడ్పీటిసి సభ్యులు రాపూరు వెంకటసుబ్బారెడ్డి, మండలాధ్యక్షురాలు పెయ్యల సంపూర్ణమ్మ, ఎంపిడిఒ ఎ.మధుసూధన్‌రావ్, సర్పంచ్ లక్ష్మీదేవి, ఎంపిటిసి సభ్యులు నారాయణరెడ్డి, డిప్యూటీ తహసిల్దార్ టి.ప్రదీప్, వైసిపి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# ప్లానింగ్ సెక్రటరీలు ప్రభుత్వ నిర్దేశాలను అమలు చేయాలి



**నెల్లూరు కార్పొరేషన్, అక్టోబరు 19, ప్రభాతవార్త:** సచివాలయం వార్డు ప్లానింగ్, రెగ్యులేషన్ కార్యదర్శులు పట్టణ ప్రణాళిక విభాగంపై సమగ్ర అవగాహన పెంచుకుని ప్రభుత్వ నిర్దేశకాలను పటిష్టంగా అమలు చేయాలని టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ గుంటూరు రీజినల్ డిప్యూటి డైరెక్టర్ (ఆర్‌డిడిటిసిపి) పి.మధుకుమార్ సూచించారు. ఆత్మకూరు, అల్లూరు, బుచ్చిరెడ్డిపాళెం, కావలి పురపాలక సంఘాలు, నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని వార్డు ప్లానింగ్ రెగ్యులేషన్ కార్యదర్శులు, పట్టణ ప్రణాళికా విభాగం సిబ్బందికి కార్పొరేషన్ కార్యాలయం కౌన్సిల్ సమావేశ మందిరంలో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మధుకుమార్ మాట్లాడుతూ ఎల్‌ఆర్‌ఎస్, ఏపిడిపిఎంఎస్ మాస్టర్ ప్లాన్, యుసిఐ, ఎంఎస్, మున్సిపల్ యాక్ట్, హెచ్‌ఎంసి యాక్ట్ 1955 ప్రణాళికా విభాగంలో సూచించిన వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. అదేవిధంగా ప్లానింగ్ కార్యదర్శుల విధి విధానాలు, బాధ్యతలపై విశేషంగా చర్చించారు. విధుల పట్ల నిబద్ధత కనబర్చని వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా పట్టణ, గ్రామీణ ప్రణాళికా అధికారి హిమబిందు, నుడా పీవో సుబ్బారావు, గుంటూరు ఆర్‌డిటిపి పూర్ణచంద్రారెడ్డి, ఏడిఎం, నెల్లూరు నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళికా విభాగం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## 4వ డివిజన్ ఇన్స్‌పెక్టర్‌పై చర్యలు చేపట్టాలి




**కావలి, అక్టోబరు 19 ప్రభాతవార్త:** కావలి మున్సిపాల్టీలో 4వ డివిజన్ ఇన్స్‌పెక్టర్‌గా పనిచేస్తున్న నాగేశ్వరరావుపై వెంటనే చర్యలు చేపట్టాలని సిఐటియు, కార్మిక నేతలు డిమాండ్ చేశారు. బుధవారం సిఐటియు ఆధ్వర్యంలో కావలి మున్సిపల్ కార్యాలయ ఆవరణలో నిరసన నినాదాలతో కూడిన ధర్నా నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ బి.శివారెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సిఐటియు నేతలు పసుపులేటి పెంచలయ్య, నాయకులు జి.మధుసూదన్‌రావు, డివైఎఫ్ఐ నాయకులు వై.కృష్ణమోహన్, పెంచల నరసింహ, యూనియన్ అధ్యక్షుడు ఎస్.ఆనందరావు,కార్యదర్శి మాలకొండయ్య, కార్మిక నాయకులు కావలి ఏసు, యం.పోలయ్య, తురక శీనయ్య, జేమ్స్, బాబు, చిన్నమ్మ, అనిత, నారాయణమ్మ, హైమావతి తదితరులు పాల్గొని మాట్లాడారు. మున్సిపల్ 4వ డివిజన్ ఇన్స్‌పెక్టర్ నాగేశ్వరరావు కార్మికుల పట్ల వ్యవహరిస్తున్న తీరు బాగలేదన్నారు. కార్మికులను అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నాడన్నారు. ప్రశ్నించిన కార్మికులను వేరే డివిజన్లకు మార్చడం దుర్మార్గమన్నారు. 30 మంది కార్మికులకు ఈ రోజు మస్టర్ వేయకుండా ఇళ్లకు పంపడం దారుణమన్నారు. ఇతనిపై చర్యలు చేపట్టకపోతే కార్మికులందరిని ఏకం చేసి పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరికలు చేశారు.

## దళితులపై దాడులు ఆపకపోతే ఇక ప్రత్యక్షదాడులే



**కావలి, అక్టోబరు 19 ప్రభాతవార్త:** దళితులపై జరుగుతున్న దాడుల్ని ఆపకపోతే ఇక ప్రత్యక్ష దాడులు చేసేందుకు తాము సిద్ధంగా వున్నామని తెలుగుదేశం పార్టీ దళిత నేతలు తీవ్ర స్థాయిలో హెచ్చరికలు చేశారు. టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆదేశాల మేరకు కావలి టిడిపి కార్యాలయంలో బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి జ్యోతిబాబురావు, జిల్లా పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి ఏగూరి చంద్రశేఖర్, ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆత్మకూరి నాగరాజు, పార్లమెంటు ఎస్సీ సెల్ అధ్యక్షులు కాకి ప్రసాద్, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు అక్కిలిగుంట సూర్యప్రకాష్, ఎస్సీ సెల్ నేత కత్తి ఆదిశేషయ్య, ఎస్సీ,ఎస్టీ ట్రేడ్ యూనియన్ గౌరవాధ్యక్షుడు బత్తుల నాగేశ్వరరావు,ఎస్సీ నేతలు కోడూరు ఆదెయ్య, కుందుర్తి వినోద్, రామతోటి నాగేంద్ర, తదితరులు పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర టిడిపి ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి మాతంగి కృష్ణపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మాతంగి కృష్ణ పిల్లల్ని పాఠశాలలో వదలడానికి వెళ్తున్న సమయంలో అతనిపై విచక్షణారహితంగా కొట్టి మోకాళ్ళపై కూర్చోబెట్టి వైసిపిలో చేరకపోతే చంపేస్తామని గొంతు మీద కత్తి పెట్టి బెదిరించడం అత్యంత దుర్మార్గమన్నారు.ఈ సంఘటన రాజారెడ్డి రాజకీయాన్ని తలపిస్తుందని దుయ్యబట్టారు. తెలుగుదేశం పాలనలో తాము ఏ విధమైన కక్ష సాధింపులకు దిగలేదన్నారు. కక్ష సాధింపులు వుంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రెండో పార్టీ వుండేది కాదని హెచ్చరించారు. అసభ్యకరమైన పదాలు మాట్లాడే దుస్థితి వైసిపి నాయకుల నుంచే ప్రారంభమైందన్నారు. దుర్మార్గంగా, అసభ్యకరంగా ప్రవర్తించే వారిని వైసిపిలో నాయకులుగా గుర్తిస్తున్నారని ఎద్దేవ చేశారు. వైసిపి ప్రభుత్వానికి కొమ్ము కాస్తున్న పోలీస్ శాఖ పద్ధతి మార్చుకోకపోతే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. జగన్‌రెడ్డి ప్రభుత్వంలో దళిత సామాజిక వర్గాన్ని టార్గెట్ చేస్తుందని తెలిపారు. దళిత సామాజిక వర్గంపై అత్యధిక దాడులు జరుగుతున్నాయన్నారు. దళితులపై వెంటనే దాడుల్ని ఆపాలని డిమాండ్ చేశారు. అలాకాని పక్షంలో ప్రత్యక్ష దాడులకు దిగాల్సి వస్తుందని హెచ్చరికలు చేశారు.

## బడుగు, బలహీన వర్గాలకు విద్యను దూరం చేయొద్దు




**కావలి, అక్టోబరు 19 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల పిల్లలకు విద్యను దూరం చేయవద్దని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి డిమాండ్ చేశారు. కావలి పట్టణ రైల్వే రోడ్డులోని జర్నలిస్ట్ క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ఉన్నత ఆశయంతో నాడు-నేడు పథకాన్ని ప్రవేశపెట్టి ప్రాథమిక పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నందుకు ఎంతో సంతోషపడ్డామన్నారు. అయితే ఇటీవల ప్రవేశపెట్టిన ఫేస్ రికగ్నేషన్ యాప్ ప్రవేశపెట్టడం వల్ల ఉపాధ్యాయులకు పెనుసవాల్‌గా మారిందన్నారు. దీంతో బడుగు, బలహీన వర్గాల విద్యార్థిని, విద్యార్థులు చదువు ఇబ్బందికరంగా మారిందన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన 16 రకాల యాప్‌లలో అప్‌లోడ్ చేయవలసిన పలు రకాల పనుల యొక్క ఫోటోలను పంపేందుకు కాలం సరిపోవడంతో విద్యాబోధనకు ప్రాధాన్యత లేకుండాపోతుందన్నారు. 5వ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు కూడా ఎక్కాలు కూడా రావడం లేదని తల్లిదండ్రులు వాపోతున్నారన్నారు.ఈ పరిణామాల వల్ల రాష్ట్ర వ్యాప్తంగా 3 లక్షల 75 వేల మంది ప్రైవేట్ స్కూళ్లలో చేరుతున్నారన్నారు. నెల్లూరు జిల్లా వ్యాప్తంగా 9 వేల 44 మంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలో చేరుతున్నట్లు సాక్షాత్తు జిల్లా కలెక్టర్ నివేదికలోనే పొందుపర్చడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి బడుగు, బలహీనవర్గాల ప్రాథమిక



విద్యకు భంగం కలగకుండా చూడాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జరుగుమల్లి విజయరత్నం, వేల్పుల మాల్యాద్రి, జ్యోతి ప్రభాకర్, జి.తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## సేవా భావంతో విధులు నిర్వర్తించాలి

**వింజమూరు,అక్టోబర్19,ప్రభాతవార్త:** వాలంటీర్లు నియమనిబంధనల మేరకు విశ్వసనీయతతో కూడిన విశేష సేవలు వారికి కేటాయించిన పరిధిలో ప్రజలకు అందించాలని వింజమూరు ఎంపిడిఒ స్వరూపరాణి పేర్కొన్నారు. బుధవారం మండలంలో ఇటీవల ఏర్పడిన ఖాళీలను భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ జారీ చేసి దరఖాస్తులను స్వీకరించారు . ఊటుకూరు, నడిమూరు, వింజమూరు బిసికాలనీ, చాకలికొండ గ్రామాల పరిధిలో 6మంది వాలంటీర్లకు నియామక పత్రాలను అందజేశారు. ఈసందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ ప్రజలకు క్షేత్రస్థాయిలో మెరుగైన సేవలు అందించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి గ్రామ సచివాలయ వ్యవస్థకు శ్రీకారం చుట్టారన్నారు. ప్రభుత్వ ఆశయాలు, లక్ష్యాలకు ధీటుగా ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు సంబంధించి అభివృద్ధి ఫలాలను అర్హులైన ప్రతి ఒక్కరికి చేరువచేసేందుకు వాలంటీర్లు కంకణబద్ధులై నిరంతరం ప్రజా సేవలో సేవాదృక్పదంతో పనిచేయాల్సి ఉందన్నారు. ఈసందర్భంగా వైఎస్ఆర్‌సిపి మండల కన్వీనర్ రేవనూరు శ్రీనివాసులురెడ్డి, పిఎసిఎస్ చైర్మెన్ జూపల్లి రాజారావులు మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం రెండు కళ్ళుగా భావించి ప్రజారంజక పాలన అందిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా నాడు దివంగత ముఖ్యమంత్రి వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి పరిపాలన అందిస్తే నేడు ఆయన తనయుడు జగన్మోహన్‌రెడ్డి ప్రజలకిచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రజలచే కొనియాడబడుతున్నాడన్నారు. ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా వాలంటీర్లు పనిచేస్తూ విధులను బాధ్యతా యుతంగా నిర్వహించాలన్నారు.

## భరత్‌కుమార్ యాదవ్‌కు ఘన సన్మానం



**నెల్లూరు అక్టోబర్ 19 ప్రభాతవార్త-హరనాథపురం :** భారతీయ జనతాపార్టీ నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షనిగా రెండవసారి ఎంపికయిన గుండ్లపల్లి భరత్‌కుమార్‌యాదవ్‌ను ఉదయగిరి నియోజకవర్గ ఇంచార్జ్ కదిరి వెంకట రంగారావు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. బుదవారం స్థానిక బిజేపి కార్యాలయంలో ఆయన పూలమాలలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా గుండ్లపల్లి మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడీ పేద ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను ప్రజలకు తెలి యజెప్పేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. కదిరి వెంకట రంగారావు మాట్లాడుతూ గుండ్లపల్లి భరత్ కుమార్ రెండవసారి జిల్లా అధ్యక్షనిగా ఎంపికవడం ఆనందంగా ఉందన్నారు. ఆయన నాయకత్వంలో పార్టీ బలోపేతానికి ఉదయగిరి నియోజకవర్గంలో పార్టీ మరింత ముందుకు తీసుకెళ్ళేందుకు కృషి చేస్తానని చెప్పారు. ఈకార్యక్రమంలో ఉదయగిరి నాయకులు మేకపాటి మాల్యాద్రినాయుడు, హనుమారెడ్డి, ఆవుల రోశయ్య, కుట్టుబోయిన మాధవరావు, గట్టుబోయిన వెంకటేశ్వర్లు యాదవ్, లెక్కమనేని రాజేష్‌నాయుడు, రంగారావు తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న పంచాయితీరాజ్ ఇంజనీర్ల నిరసన



**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 19 ప్రభాతవార్త** న్యాయమైన డిమాండ్ల సాధనకై ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్ ఇంజనీర్ల సంఘ సంయుక్త కార్యాచరణ సమితి ఇచ్చిన పిలుపు మేరకు జిల్లావ్యాప్తంగా పంచాయితీరాజ్ ఇంజనీర్లు మూడవరోజైన బుధవారం కూడా బోజన విరామ సమయంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లాలోని పంచాయితీరాజ్ ఎస్ఈ కార్యాలయంతోపాటు ఈఈ కార్యాలయాలలో..డివిజన కార్యాలయాలలో బోజన విరామ సమయంలో ఇంజనీర్లు నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పంచాయితీరాజ్ ఇంజనీర్ల సంయుక్త కార్యాచరణ కమిటీ ప్రతినిధులు జేఏసీ సెక్రటరీ జనరల్ మున్వర్, వైస్‌చైర్మన్ బాబూరావు, జేఏసీ నాయకులు జీసీవెంకయ్య, ఎస్‌కెరఫీలు ఈ సందర్భంగా మాట్లాడుతూ న్యాయమన డిమాండ్ల సాధన కోసం ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్ ఇంజనీర్ల సంఘ సంయుక్త కార్యాచరణ సమితి ఇచ్చిన పిలుపు మేరకు దశలవారీగా నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతోం దన్నారు. ఇందులో భాగంగా ఈనెల 13 నుండి 15 వరకు నల్లబ్యాడ్జీలతో విధులకు హాజరు కావడం జరిగిందన్న వారు 17 నుండి 19వ తేదీ వరకు బోజన విరామ సమయంలో ఎస్ఈ, ఈఈ, డివిజన్ కార్యాలయాల వద్ద నిరసన కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఇక 20వ తేదీ విజయవాడలోని పంచాయితీరాజ్ ఇంజనీరింగ్ చీఫ్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించడం, 24వ తేదీ నుండి సహాయ నిరాకరణ చేయడం జరుగుతుందన్నారు. 1.10.2018-31.05.19 మధ్యకాలంలో జరిగిన ఉపాధిహామీపథకం పనులు, ఎస్‌డీఎఫ్ పనులకు సంబందించి పంచాయితీరాజ్ ఇంజనీర్లపై ఎటువంటి క్రమశిక్షణా చర్యలు తీసుకోకూడదని, ప్రభుత్వ ప్రాధాన్యతా భవనాల (రైతుభరోసాకేంద్రాలు, సచివాలయాలు, డిజిటల్‌లైబ్రరీలు) నిర్మాణాలకు సకాలంలో సిమెంట్, స్టీల్ తదితరాలు సరఫరా కాకపోవడం, చేసిన పనులకు బిల్లులు ఇవ్వకపోవడం కారణంగా నిర్దేశించిన గడువులో ఆయా భవనాల నిర్మాణం పూర్తికానందుకు పంచాయితీరాజ్ ఇంజనీర్లకు బాధ్యులను చేయవద్దని తాము డిమాండ్ చేస్తున్నామన్నారు. అలాగే ఎటువంటి విచారణ, తగిన కారణాలు లేకుండా పంచాయితీరాజ్ ఇంజనీర్లపై చర్యలు తీసుకోవద్దని...ఖాళీగా వున్న ఏఈ-ఏఈఈ పోస్టులను తక్షణమే భర్తీచేయాలని...ప్రభుత్వ పనులకు సరఫరా చేస్తున్న సిమెంట్ నిల్వచేసుకొనే గోడవున్లు లేనందున ఆ పద్దతిని రద్దుచేయాలని తాము డిమాండ్ చేస్తున్నామన్నారు. ఇక శాఖలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు, డేటా ఎంట్రీఆపరేటర్లకు, సాంకేతిక సహాయకులకు ప్రతినెలా సక్రమంగా వేతనాలు చెల్లించాలని..డీఈఈలకు ఆరు నెలలుగా చెల్లించాల్సిన వాహనాల అద్దెలను చెల్లించాలని..ఏఈ-ఏఈఈలకు ఏడాదిగా చెల్లించాల్సిన ఫిక్స్‌డ్ టీఏను చెల్లించాలని..కొత్తగా ఏర్పాటైన జిల్లాలకు ఎస్ఈ, ఈఈ పోస్టులను మంజూరు చేయాలని తాము డిమాండ్ చేస్తున్నామన్నారు.

## పారిశుధ్యం పక్కకు నెట్టి.. ఫొటోలకు ఫోజులు పెట్టి



**ఉలవపాడు, అక్టోబరు 19, ప్రభాతవార్త** పేరుకే మండల కేంద్రం ఇరవైకి పైగా శాఖలకు చెందిన మండల అదికారులు, పదుల సంఖ్యలో వార్డు, ఎంపీపీ వంటి ప్రజాప్రతినిధులు తరచూ మండలంలో ప్రజా సమస్యలపై వెనువెంటనే స్పందించే శాసన సభ్యులు, ప్రభుత్వ తీరుపై మండిపడే ప్రతిపక్ష నాయకులు అందరూ ఉన్న మండల కేంద్రమైన ఉలవపాడులోని పంచాయతీల్లో పారిశుధ్యంపై ఉన్న చిన్నచూపు నిర్లక్ష్య ధోరికి అడ్డుకట్ట వేసి పారిశుధ్య నిర్వహణ గాడిలో పెట్టే వారే కరువయ్యారు అనే విషయం చర్చనీయాంశంగా మారింది. గత కొన్ని సంవత్సరాలుగా ఎప్పుడూ లేని విధంగా పంచాయతీ పరిధిలో ఎక్కువ శాతం వీధులు వ్యర్థాలు చెత్తాచెదారంతో దుర్వాసన విరాజిల్లుతున్న సంబంధిత అధికారులకు చీమ కుట్టినట్లు కూడా లేదు. సరికదా పారిశుధ్యపై ఎవరైనా గట్టిగా నిలదీస్తే మీరు ఏమైనా మాకు దసరా మామూలు ఇచ్చారా ఇచ్చిన వారిషాపులు దగ్గర చేయడానికి సరిపోవడం లేదు అంటూ వారి దగ్గర నుండి వచ్చే సమాధానంతో ఎవరికి చెప్పుకోవాలో తెలియక ఊరకుండిపోతున్నారు. సరే పంచాయతీ కార్యదర్శికి విన్నవించుకున్నా సదరు అధికారిణి గుమస్తా గా పంచాయతీని శాసిస్తున్న మరో అధికారికి అప్పగిస్తారు సదరు అధికారి ఆమె చెప్పిందిలే మీ పని మీద ఏమైనా వసూళ్లు చేస్తే వాటా మాత్రం చెల్లించాలి ఇది అక్కడి పరిస్థితి. ఇంకా దానికి తోడు ఎవరైనా పారిశుధ్యం పై వార్త కథనాలు ప్రచురిస్తే మెయిన్ రోడ్డులో ఎక్కడైనా తెల్లగా బ్లీచింగ్ చల్లి రెండు మూడు ఫొటోలు దిగి ముందుగా పథకం ప్రకారం ఏర్పాటు చేసుకున్న భజన బృందం వారిచే ఆహా ఓహో అంటూ వాస్తవాలు దాచిపెట్టి అసత్య ప్రచారాలకు తెర లేపుతారు. ఇలా చెప్పుకుంటూ పోతే మరెన్నో దీనికి మచ్చుకి మండలానికి ఒకే ఒక్క నాయకుడు మైనార్టీల తరుపున మండల పరిషత్‌కి నియమించబడ్డ కోఆప్షన్ ఇంటికి ఎదురుగా మురికి నీరు చెరువును తలపిస్తుంది. ఈ సమస్యపై గతంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా కందుకూరు ఎమ్మెల్యే ఈ ప్రాంతంలో పర్యటించినప్పుడు ఈ మురికి నీటి సమస్యపై ఆయనకు ఆ ప్రాంత ప్రజలు విన్నవించుకున్నారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే ఈ సమస్యను నాలుగు రోజులలో పరిష్కరించాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశించిన ఆయన మాట కూడా పంచాయతీ అధికారులు పెడచెవిన పెట్టారని ఆ ప్రాంత ప్రజలు వాపోతున్నారు. పారిశుధ్య సమస్య పరిష్కారం కాక తమ గోడు ఎవరికి చెప్పుకోవాలో తెలియక స్తబ్ధతగా ఉండాల్సిన స్థితి ఏర్పడింది. ఇకనైనా అధికారులు స్పందించి ఉలవపాడు పంచాయతీ వారిని గాడిలో పెట్టి ప్రజలకు సౌకర్యాలు కల్పించాలని పలువురు కోరుకుంటున్నారు.



## పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఆసరా



**కందుకూరు,అక్టోబర్19,ప్రభాతవార్త:** అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స కోసం ఇబ్బంది పడుతున్న వారందరికీ ముఖ్యమంత్రి సహాయనిధి ఆసరాగాఉటుందని శాసనసభ్యుడు మానుగుంట మహీధర్‌రెడ్డి అన్నారు.ప్రతి ఒక్కరికీ వైద్యం అందే విధంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి గ్రామస్థాయిలోనే విలేజ్ క్లీనిక్‌లు ఏర్పాటు చేస్తున్నట్లు గుర్తుచేశారు.బుధవారం తన క్యాంప్ కార్యాలయంలో కందుకూరు పట్టణంలోని ముత్తరాసుపాలెంకు చెందిన మత్స్యకార కుటుంబానికి సిఎం సహాయ నిధి కింద మంజూరైన చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మెరుగైన వైద్యం కోసం ప్రయత్నిస్తుంటారని అటు ప్రభుత్వ,ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స కోసం లక్షలాది రూపాయలు ఖర్చు పెట్టలేని వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.మత్స్యకార కుటుంబానికి చెందిన మాధవ లక్ష్మీ దంపతులకు 7సంవత్సరాల కుమార్తె కలదు.చిరుప్రాయంలోనే గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతోంది.3నెలల క్రితం మధురైలోని వేలిమల ఆసుపత్రిలో ఆపరేషన్ చేయించారు.అయితే లక్ష రూపాయలు అప్పుచేసి తన బిడ్డను బతికించుకున్నారు.ఈ సందర్భంలో వారు పేద కుటుంబం కావడంతో ఆకుటుంబం ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డిని కలిసి తమ పరిస్థితిని విన్నవించారు.వెంటనే స్పందించిన ఆయన ముఖ్యమంత్రి సహాయనిధి కోసం ప్రతిపాదన పంపించి 5లక్షల రూపాయలు మంజూరు చేయించారు.ఆ చెక్కును బుధవారం ఎమ్మెల్యే ఆ కుటుంబసభ్యులకు అందజేశారు.పేద,మత్స్యకార కుటుంబానికి ఆర్థిక సహాయం చేయూత అందించిన శాసనసభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.మత్స్యకార సంఘం అధ్యక్షులు కొంగల నాగరాజు ఎమ్మెల్యేకి ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలియజేశారు.

## రాజేష్ దాతృత్వం పలువురికి స్ఫూర్తిదాయకం



**కందుకూరు,అక్టోబర్19, ప్రభాతవార్త:** తెలుగుదేశం నెల్లూరు పార్లమెంట్ ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్ బుధవారం భారీగా విరాళం అందించారు.జిల్లా పరిధిలోని కొండాపురం మండలం సాయిపేట గ్రామంలో అభయ ఆంజనేయస్వామి విగ్రహ నిర్మాణానికి గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు 25వేల రూపాయలను అందించడం జరిగింది.ఆ గ్రామానికి చెందిన ఎం.సుబ్బారావు,తల్లపనేని కోటేశ్వరరావు,మేడికొండ వెంకటేశ్వర్లు,సిహెచ్ నరసింహలకు ఈ నగదును తన కార్యాలయంలో అందజేశారు.విరాళం అందించిన రాజేష్‌కు వారు కృతజ్ఞతలు తెలిపారు.లింగసముద్రం మండలం చిన్నపవని గ్రామంలో లక్ష్మీ పద్మావతి కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో పనిచేస్తున్న అర్చకస్వామి గృహనిర్మాణానికి గ్రామస్తుల కోరిక మేరకు లక్ష రూపాయల విరాళాన్ని అందజేయడం జరిగింది.కందుకూరు పట్టణంలోని 14వ వార్డుకు చెందిన పలువురు యువకులు రాజేష్‌ను కలిసి క్రికెట్ కిట్ అందించాలని విజ్ఞప్తి చేశారు.వారికి 15వేల రూపాయలను అందజేశారు.రాజేష్ దాతృత్వం పలువురికి స్ఫూర్తిదాయకంగా ఉండాలని పలువురు కోరారు.

## హత్యా ప్రయత్నం చేసిన దోషులను శిక్షించాలి



**కందుకూరు టౌన్,అక్టోబర్19,ప్రభాతవార్త:** టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి మాతంగి కృష్ణపై హత్యాయత్నం చేసిన వైయస్సార్‌సిపి నాయకులపై తక్షణమే కేసు నమోదు చేయాలని టిడిపి నేతలు డిమాండ్ చేశారు.బుధవారం పట్టణ కార్యాలయంలో ఎస్సీ సెల్ నాయకులు ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి అనుచరులు మాతంగి కృష్ణపై దాడిచేశారని ఆరోపించారు.వైయస్సార్ నాయకులు దళితులపై యధేచ్ఛగా దౌర్జన్యాలు చేస్తున్నారని విమర్శించారు.ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు రాయపాటి శ్రీనివాసరావు,గోచిపాతల మోషే,చదలవాడ కొండయ్య,రెబ్బవరపు మాల్యాద్రి,రమేష్‌చంద్ర,పులి నాగరాజు,కరేటి ప్రభాకర్ తదితరులు విలేకర్ల సమావేశంలో పోలీసులకు విజ్ఞప్తి చేశారు.దోషులను గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## టిఎఆర్ఎల్‌పై ఉపాధ్యాయులకు శిక్షణ

చేజర్ల,అక్టోబర్19,ప్రభాతవార్త: తరగతి గదిలో చదవడం, వ్రాయడం లాంటి సామర్థ్యాల్లో వెనుకబడిన విద్యార్థుల్లో ఆసామార్థ్యాలను పెంచేందుకు టిఎఆర్ ఎల్ కార్యక్రమాన్ని రూపొందించి తద్వారా ఉపాధ్యాయులకు నాలుగు రోజులపాటు శిక్షణ ఇస్తున్నామని చేజర్ల మండల విద్యాశాఖాధికారి పంచాగ్నుల కళాధర్ పేర్కొన్నారు. చేజర్ల జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో ఈ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కోవిడ్ కారణంగా విద్యార్థుల్లో తరగతులు పెరిగినా అభ్యసనా సామర్థ్యాలు తగ్గాయని ఇందుకోసమే మండలం నుంచి నలుగురు ఆర్‌పిలు శిక్షణ పొంది మండలంలోని ఉపాధ్యాయులకు 4రోజులపాటు తెలుగు, గణితం సబ్జెక్టులపై శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ఆట, పాటలు, కృత్యాలు, అనుభవాలు పంచుకోవడం ద్వారా విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంచేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఆర్‌పిలు వివరించారు. మండలంలో 36మంది ఉపాధ్యాయులకు ఈ శిక్షణ ఇస్తున్నట్లు ఎంఇఒ తెలిపారు. చేజర్ల జిల్లాపరిత్ ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయిని పి.హైమావతి మాట్లాడారు. ఆమంచర్ల సుబ్రహ్మణ్యం, పులికొల్లు నరహరి, పొట్టా హరి , మాచునూరి మాల్యాద్రిలు రీసోర్స్‌పర్సన్‌లు వ్యవహరించారు.

## మడనూరులో వైద్య శిబిరం



**మనుబోలు, అక్టోబరు 19 ప్రభాతవార్త** మండలంలోని మడనూరు గ్రామంలో బుధవారం వైద్య శిబిరం నిర్వహించారు. ఆ గ్రామ బిసి కాలనీలో ఇటీవల విషజ్వరాలు ప్రబలాయి. దీనిపైన ఎంపిడివో గండవరం వెంకటేశ్వర్లు, ఇవోపిఆర్‌డి పుట్టా వెంకట రమణయ్య, పంచాయతీ కార్యదర్శి సోనీ, రాజా, ఆరోగ్య సిబ్బందితో కలిసి బిసి కాలనీలో పర్యటించారు. అక్కడ వైద్య శిబిరం నిర్వహించారు. అనంతరం వీధుల్లో వున్న పేడ దిబ్బలను తొలగించి సైడు కాలువలలో బ్లీచింగ్ చేశారు. ఎక్కడ చూసినా అపరిశుభ్రమైన వాతావరణం వుందని, దోమలను గుర్తించి ఫాగింగ్ చేశారు. వీరి వెంట వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ పాఠశాలలో ఫిట్ ఇండియా ఫ్రీడమ్ 3.0 రన్




**కావలి రూరల్, అక్టోబరు 19 ప్రభాతవార్త** కావలి వెంగళరావునగర్‌లో శ్రీ పొట్టి శ్రీరాముల మున్సిపల్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఎన్‌సిసి క్యాడెట్స్, ఎన్‌సిసి కేర్‌టేకర్ తిప్పారెడ్డి ఆధ్వర్యంలో ఫిట్ ఇండియా ఫ్రీడమ్ 3.0 రన్ నిర్వహించారు. ఫిట్ ఇండియా రన్, ఆజాదీకా అమృత మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు 10 ఆంధ్రా నావెల్ యూనిట్ నెల్లూరు కమాండింగ్ అధికారి లెఫ్టినెంట్ కమాండర్ రామచంద్రన్ సూచనల మేరకు ఈ రన్‌ను నిర్వహించారు. ఈ రన్‌ను తల్లిదండ్రుల కమిటీ చైర్‌పర్సన్ ఆశాజ్యోతి జెండాని ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధా నోపాధ్యాయులు వి.సుబ్బారావు మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమన్నారు. ప్రతి రోజు నడిచినట్లయితే అనారోగ్యాన్ని పారదోలి మంచి ఆరోగ్యవంతులుగా వుండవచ్చునన్నారు. వ్యాయామం కూడా అందరూ అలవర్చుకోవాలన్నారు. ఎన్‌సిసి క్యాడెట్లు ఫిట్ ఇండియా, హెల్త్ ఇండియా, ఆరోగ్యమే మహాభాగ్యం అంటూ నినాదాలు చేస్తూ పాఠశాల నుంచి వెంగళరావునగర్, తదితర ప్రాంతాలలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రుల కమిటీ వైస్ చైర్మన్ సయ్యద్ ఘనీబాషా, శాంతకుమారి, అమ్జాద్ ఆలి, శార్యాణి, శ్రీనివాసులు, సాబిరా, శ్రీలక్ష్మి, రజనీ, విజయలక్ష్మి, సుమన, సుబ్బయ్య, ఫణిరాజ్, అరుణ, మహబూబ్ మస్తాన్, సఫియా, రమాదేవి, ఎన్‌సిసి క్యాడెట్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మక్తాపురం వద్ద పెన్నానదిలో వ్యక్తి గల్లంతు



**సంగం అక్టోబర్ 19 ప్రభాతవార్త** సంగం మండలంలోని మక్తాపురం గ్రామం వద్ద పెన్నానదిలో వ్యక్తి గల్లంతు అయ్యాడు. నరసింహులు అనే గిరిజనుడు చేపలవేటకోసం నదిలో దిగి గల్లంతు అయ్యాడు విషయం తెలుసుకున్న వెంటనే సిఐ రవినాయక్, ఎస్ఐ నాగార్జునరెడ్డి, ఆర్ఐ వాసు, విఆర్ఓ ప్రసాద్, సెక్రటరీ అరుణ, మహిళా పోలీస్ అశ్వినీ తదితరులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. అగ్నిమాపక సిబ్బంది గల్లంతైన నరిసింహులు కోసం గజ ఈతగాళ్ళతో నదిలో గాలింపు చర్యలు చేపట్టారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో పోషక విలువలపై అవగాహన



**బిట్రగుంట, అక్టోబరు 19 ప్రభాతవార్త** బోగోలు మండలం తెల్లగుంట గిరిజన కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం గర్భిణీ స్త్రీలు తీసుకోవాల్సిన పోషకాహారం గురించి సూపర్‌వైజర్ సుహాసిని అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. గర్భవతుల నమోదు కార్యక్రమంతో పాటు పోషక విలువలు, ఆరోగ్యానికి సంబంధించి వివరించారు. ఈ కార్యక్రమంలో మహిళా సంరక్షణ కార్యదర్శి జయశ్రీ, అంగన్‌వాడీ కార్యకర్తలు, గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.

## అమరావతి రైతులపై వైసిసి గూండాల దాడులు అరికట్టాలి



**కావలి రూరల్, అక్టోబరు 19 ప్రభాతవార్త** అమరావతి రాజధానికి భూములు ఇచ్చిన రైతులపై వైసిపి గూండాలు చేస్తున్న దాడులు అరికట్టాలని తెలుగుదేశం పార్టీ విభిన్నప్రతిభావంతుల రాష్ట్ర కార్యదర్శి, జాతీయ వికలాంగుల వేదిక జాతీయ ప్రధాన కార్యదర్శి మండవ వెంకట్రావు డిమాండ్ చేశారు. బుధవారం ఆయన కావలి తహశీల్దార్‌ని కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం మండవ మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన అనంతరం రాష్ట్రానికి రాజధాని లేకపోవడంతో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం 5 కోట్ల ప్రజలకు అనుకూలంగా అన్ని రాజకీయ పార్టీల అంగీకారంతో రాష్ట్ర నడిబొడ్డున వున్న అమరావతిని రాజధానిగా నిర్ణయించిందన్నారు. ఆ ప్రాంతంలో వున్న 29 గ్రామాల ప్రజలు ప్రభుత్వం అడిగిన వెంటనే 34 వేల ఎకరాల భూములను రాజధానికి ఇచ్చారన్నారు. నాటి ప్రతిపక్ష నేత నేటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నిండు సభలో అంగీకరించి అధికారంలోకి వచ్చిన తర్వాత నేడు మాటమార్చి మడమ తిప్పి మూడు రాజధానులు అని ప్రజలను రెచ్చగొట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. నాడు అమరావతి రాజధానికి శంఖుస్థాపన చేసిన ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి, ప్రజలను మోసం చేయడం కాదా అన్నారు. ఆ భూముల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ భవనాలను దాదాపు 10 వేల కోట్ల రూపాయలతో నిర్మిం చారన్నారు. ఒక సుందర నగరం, ఒక సంపద సృష్టించే అమరావతి రాజధానిని కుట్రలతో చంపేయడం ఆంధ్రులకే అవమానమన్నారు. కుల, మతాల మధ్య విభేదాలు సృష్టించి రాష్ట్ర సంపదను అధికార పార్టీ ప్రభుత్వ పెద్దలు దోచుకోవడానికి, దాడుకోవడానికి ఈ మూడు రాజధానుల కుట్ర అని విమర్శించారు. ఈ మూడున్నర సంవత్సర కాలంలో రాష్ట్రాభివృద్ధి లేదని, నిరుద్యోగులకు ఉద్యోగాలు లేవన్నారు. ప్రతి నెల 1వ తేది ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితిలో వుండి అప్పుల రాష్ట్రంగా తీర్చిదిద్ది భావితరాల భవిష్యత్‌ను అంధకారంలో నెట్టి వేయడం తప్ప రాష్ట్రానికి ఒరిగిందేమి లేదని దుయ్యబట్టారు. అమరావతిని రాజధానిగా వుంచాలని ఉత్తరాంధ్ర వరకు రైతులు పాదయాత్ర చేస్తుంటే వైసిసి గూండాలు రాళ్ళతో, కర్రలతో, రాడ్లతో, సీసాలతో, పెట్రోలు, డీజల్‌తో దాడులు చేయడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా చేసిన తప్పును సరిదిద్దుకొని భూములు ఇచ్చిన రైతులు చేస్తున్న పాదయాత్రకు మద్దతు పలికి అమరావతిని రాజ ధానిగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రంలోని దివ్యాంగులందరూ ఏకమై రాబోవు ఎన్ని కలలో వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి బుద్ధిచెప్పడం జరుగుతుందని హెచ్చరించారు. దివ్యాంగ నేతలు ఇనాయిత్ హుస్సేన్, ఎస్.కె.బాజి. వేణు, ఈశ్వరయ్య, గోతం మాలకొండయ్య, దివ్యాంగులు పాల్గొన్నారు.

## మాగుంట సుధాకర్‌రెడ్డి మృతికి ఎంఎస్‌ఆర్‌లో నివాళులు

**కావలి, అక్టోబరు 19 ప్రభాతవార్త** కావలి పట్టణంలోని ఎంఎస్‌ఆర్ డిగ్రీ కళాశాల వ్యవస్థాపకులలో ఒకరైన దివంగత మాగుంట సుబ్బరామిరెడ్డి సోదరుడు మాగుంట సుధాకర్‌రెడ్డి మృతి తీరని లోటు అని అధ్యాపకులు తెలిపారు. బుధవారం ఎంఎస్‌ఆర్ డిగ్రీ కళాశాలలో మాగుంట సుధాకర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఈ కళాశాల ప్రిన్సిపాల్ తలపనేని ఉమ మాట్లాడుతూ మాగుంట కుటుంబం ఎన్నో కళాశాలలు స్థాపించి ఎంతో మందికి ఉద్యోగవకాశాలు కల్పించారన్నారు. ఎంతో మంది విద్యార్థుల్ని ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్ది వారి బంగారు భవిష్యత్‌కు బాటలు వేశారన్నారు. మాగుంట కుటుంబంలోని వ్యక్తులు మృతి చెందడం ఎంతో బాధాకరమన్నారు. మాగుంట సుధాకర్‌రెడ్డి మృతి పట్ల కళాశాలకు సెలవు ప్రకటించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## దేవాలయానికి ఎన్ఎస్ఆర్ ట్రస్టు ద్వారా మైక్ సెట్ వితరణ



**గాంధీ జన సంఘం( కోవూరు,)అక్టోబర్19 ప్రభాతవార్త** : గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా కోవూరు పంచాయతీ పరిధిలోని గాంధీ జన సంఘం ప్రాంతంలోని ప్రజలు తమ దేవాలయానికి మైక్ సెట్ కావాలని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డిని కోరడం జరిగింది. ఈ మేరకు బుధవారం పాటూరు గ్రామంలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమమంలో గాంధీ జన సంఘం వాసులకు మైక్ సెట్‌ను ఎన్ఎస్ఆర్ ట్రస్టు ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ డి. నిరంజన్‌బాబురెడ్డి, ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, జెడ్పీటీసీ శ్రీలత, ఎంపీపీ టి. పార్వతి, వైస్ ఎంపీపీలు ఎస్ నరసింహులురెడ్డి, జి. సాయిశృతి, పడుగుపాడు సొసైటీ చైర్మన్ ఆర్. మల్లికార్జున్‌రెడ్డి, మాజీ సీడీసీ చైర్మన్ సుబ్బారెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, మండల పరిషత్ ఉపాధ్యక్షులు నరసింహులురెడ్డి, సాయిలక్ష్మి, గ్రామ సర్పంచ్ బి. శ్రీదేవి, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కమిటీ సభ్యుడు సుబ్బరాయుడు ఎంపీటీసీ సభ్యులు విజయసేనారెడ్డి,, ఏఈ జగదీష్, పీఆర్ఏఈ పరమేశ్వరలింగం, గృహనిర్మాణ శాఖ ఏఈ భాస్కర్‌రెడి , ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కమిటీ సభ్యుడు సుబ్బరాయుడు ఎంపీటీసీ సభ్యులు విజయసేనారెడ్డి, గ్రామ సర్పంచ్ శ్రీదేవి, గంగవరం సర్పంచ్ లక్ష్మీకుమారి, నేతలు కె. మల్లికార్జున, కె. ప్రసాద్, ఆదిరెడ్డి, సుధాకర్, తదితరులు ఉన్నారు. తదితరులు ఉన్నారు.

## జీపు జాతాను విజయవంతం చేయాలి




కోవూరు, అక్టోబర్19 ప్రభాతవార్త : ఏపీ జెన్‌కో శ్రీ దామోదరం సంజీవయ్య థర్మల్ కేంద్రం ప్రైవేటీకరణను ఉపసంహరించుకోవాలని కోరుతూ డీవైఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 22,23,24 తేదీల్లో వెంకటాచలం, తోటపల్లి గూడూరు, ముత్తుకూరు మండలాల్లో చేపట్టనున్న జీపు జాతాను విజయవంతం చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు పి. సురేంద్ర తెలిపారు. కోవూరులోని సీపీఎం కార్యాలయంలో బుధవారం దీనికి సంబంధించి గోడ పత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక పరిశ్రమల్లో 75 శాత ఉద్యోగాలు యువతీ యువకులకు కల్పించేలా జీవోను అమలు చేయాలన్నారు. అదేవిధంగా పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని పేర్కొన్నారు. అదేవిధంగా రిలయన్స్ కంపెనీ పేరుతో తీసుకుని 2800 ఎకరాల భూమిలో పరిశ్రమలు ఏర్పాటు చేసి స్థానిక యువతకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో నవంబర్ 3న ఛలో ఢిల్లీకి మద్దతుగా ఈ జీపు జాతాను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ నేతలు సురేష్, వెంకటేశ్వర్లు, హుమయూన్, ఖాదర్‌బాషా, తదితరులు ఉన్నారు.

## ప్రతిభ చూపిన పోలీసులకు రివార్డులు



**కోవూరు, అక్టోబర్19 ప్రభాతవార్త** : కోవూరు పోలీస్‌స్టేషన్ పరిధిలోని నేతాజీనగర్‌లో దారుణహత్యకు గురైన గౌస్ మొహిద్దీన్ కేసులో నిందితులను సకాలంలో అరెస్టు చేయడంలో ప్రతిభ చూపిన వారికి జిల్లా ఎస్పీ విజయరావు ఆదేశాల మేరకు రివార్డులను అందజేయడం జరిగిందని రూరల్ డీఎస్పీ హరినాథరెడ్డి తెలిపారు. ఈ మేరకు బుధవారం సర్కిల్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ప్రతిభ చూపిన కోవూరు సీఐ రామకృష్ణారెడ్డి, ఎస్సై డి. వెంకటేశ్వరరావు, సీహెచ్ వాసు, ఏఎస్సై కె. సత్యనారాయణ, పోలీసులు పి. సునీల్ కుమార్, యువ కుమార్, కె. శ్రీనివాసులు, హెడ్ కానిస్టేబుల్ ఎస్‌కే రషీద్‌లను డీఎస్పీ ప్రత్యేకంగా అభినందించి రావార్డులు అందజేశారు.

## ఇరుముడితో షిరిడీ చేరుకున్న బాబా భక్తులు



**నెల్లూరు అక్టోబర్ 19 ప్రభాతవార్త-హరనాథపురం** నగరంలోని బాలాజీనగర్ అద్దాల సాయిబాబా(సాయి దర్బార్) మందిర నిరా వ్యహకుల ఆధ్వర్యంలో 200మంది బాబా భక్తులు ఇరుముడితో షిరిడీ చేరుకుని బుధవారం బాబాను దర్శించుకున్నారు. బుధవారం ఉదయం షిరిడీలో బాబా సమాదిమందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఇరుముడిని తలపై ఉంచి మహా ప్రదక్షణ చేశారు. అనంతరం చావడి, ద్వారకామాయి మీదుగా సమాది మందిరం వద్దనున్న బాబాను దర్శించుకుని ఇరుముడిని ఆయన పాదాలకు తాకించారు. గురుస్థాన్ వద్దనున్న నంద దీపం, రావి చెట్టుకు ప్రదక్షణలు చేసి ఇరుముడిని స్వామికి సమర్పించారు. ఈసందర్భంగా సాయిదర్బార్ చైర్మన్ మధుసాయి మాట్లాడుతూ షిరిడీ యాత్రలో భాగంగా పెద్దసంఖ్యలో బాబా మాలలు ధరించి బాబాను దర్శించుకోవడం ఆనందంగా ఉందన్నారు. నేడు షిరిడీ పురవీధుల్లో పల్లకీ ఉత్సవాలను నిర్వహించనున్నామని, బాబా అనుగ్రహంతో ఇంతటి సత్కార్యాన్ని నిర్విఘ్నంగా కొనసాగిస్తునామని పేర్కొన్నారు.

## అనారోగ్య బాధితునికి ఆర్థిక సాయం

**బిట్రగుంట, అక్టోబరు 19 ప్రభాతవార్త** బోగోలు మండలం నాగులవరం పంచాయతీలోని దళితవాడలో పెంచర్ల కిరణ్ అనారోగ్యంతో మంచానికే పరిమితం కాగా అతని ఆరోగ్య పరిస్థితి దృష్టిలో వుంచుకొని ఆ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకునేందుకు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ కాంద్ర సతీష్‌నాయుడు మిత్ర బృందం బుధవారం తమవంతు సాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు సతీష్‌నాయుడు మిత్ర బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

# BUCHIREDDYPALEM NAGAR PANCHAYAT
### SPSR NELLORE DISTRICT
### e - procurement tender notice

| Sl. No. | Tender Notice No | Name of work | Estimate Cost in Lakhs |
|---|---|---|---|
| 1 | 03A/E1/2022-23 2nd Recall | 15 Finance Grant- Laying of CC raod Dharga street in in ward No.3 | Rs.3.41 |
| 2 | 05/E1/2022-23 2nd Recall | 15 Finance Grant- Laying of CC raod From Govt.school to Alapaka Seenaiah Housein ward No.5 | Rs.3.41 |
| 3 | 06/E1/2022-23 2nd Recall | 15 Finance Grant- Laying of CC raod Sai Street ward No.5 | Rs.2.00 |
| 4 | 07/E1/2022-23 2nd Recall | 15 Finance Grant- Laying of CC raod at sivakotaih street ward No.8 | Rs.3.68 |
| 5 | 08/E1/2022-23 2nd Recall | 15 Finance Grant- Laying of CC raod From SR Masthan Street ward No.8 | Rs.2.00 |
| 6 | 17/E1/2022-23 2nd Recall | 15 Finance Grant- Construction of CC drain Majid Street In ward No.6 | Rs.3.41 |
| 7 | 18/E1/2022-23 | 15 Finance Grant- Construction of CC drain Sk.Jayadh house to urdhu school In ward No.7 | Rs.4.41 |
| 8 | 20/E1/2022-23 2nd Recall | 15 Finance Grant- Construction of CC drain at Subbareddynagar in ward No.10 | Rs.3.88 |
| 9 | 21/E1/2022-23 2nd Recall | 15 Finance Grant Construction of CC drain at syndicate Bank back street in ward No.11 | Rs.3.51 |
| 10 | 22/E1/2022-23 2nd Recall | 15 Finance Grant- Construction of CC drain at from dileep house to Gudipalli cannel in ward No.12 | Rs.2.00 |
| 11 | 23/E1/2022-23 2nd Recall | 15 Finance Grant- Construction of CC drain at Netaji School street in ward No.15 | Rs.4.41 |
| 12 | 48/E1/2022-23 2nd Recall | 15 Finance Grant- Construction of CC drain at at Netaji School street in ward No.16 | Rs.4.41 |
| 13 | 49/E1/2022-23 2nd Recall | 15 Finance Grant- Construction of CC drain at Mettla Doddi vari street in ward No.17 | Rs.2.41 |
| 14 | 50/E1/2022-23 2nd Recall | 15 Finance Grant- providing Motor point, Motor and pipeline at Durga Nagar in ward No.3 | Rs.3.00 |
| 15 | 51/E1/2022-23 2nd Recall | 15 Finance Grant- providing Motor point, Motor and pipeline in ward No.3 | Rs.1.00 |
| 16 | 52/E1/2022-23 2nd Recall | 15 Finance Grant- providing Motor point, Motor and pipeline in ward No.6 | Rs.3.00 |
| 17 | 65/E1/2022-23 | 15 Finance Grant- providing Motor point, Motor and pipeline in ward No.7 | Rs.2.00 |
| 18 | 64/E1/2022-23 2nd Recall | 15 Finance Grant- providing Motor point, Motor and pipeline in ward No.8 | Rs.1.00 |
| 19 | 63/E1/2022-23 2nd Recall | 15 Finance Grant- providing Motor point, Motor and pipeline in ward No.10 | Rs.3.00 |
| 20 | 62/E1/2022-23 2nd Recall | 15 Finance Grant- providing Motor point, Motor and pipeline in ward No.11 | Rs.3.036 |
| 21 | 61/E1/2022-23 2nd Recall | 15 Finance Grant- providing Motor point, Motor and pipeline in ward No.12 | Rs.1.68 |
| 22 | 59/E1/2022-23 2nd Recall | 15 Finance Grant- providing Motor point, Motor and pipeline in ward No.15 | Rs.2.00 |
| 23 | 58/E1/2022-23 2nd Recall | 15 Finance Grant- providing Motor point, Motor and pipeline in ward No.16 | Rs.2.47 |
| 24 | 57/E1/2022-23 2nd Recall | 15 Finance Grant- providing Motor point, Motor and pipeline in ward No.17 | Rs.4.47 |
| 25 | 45/E1/2022-23 2nd Recall | 15 Finance Grant - Development of Central Medians, Green belt development, Traffic isaland development & Road side plantation in Buchireddypalem Nagar Panchayat | Rs.7.06 |

The above tenders are available at e-procurement platform in the following dates as detailed below.

1. **Bid document download start date : 19-10-2022 @ 10.00 AM**
2. **Last date and time for receipt of bids : 26-10-2022 up to 05.00 PM**
3. **Bid opening date : 26-10-2022 5.30 PM onwards**

For more details, please see tha e-Procurement market place: ***http://tender.apeprocurement.gov.in***

**Sd/- L.Chandra sekhar Reddy**
**Municipal Commissioner,**
**Buchireddypalem Nagar Panchayat.**

## టపాసుల గోడౌన్ల తనిఖీ



ఉదయగిరి అక్టోబర్ 19 ప్రభాతవార్త మం డలకేంద్రమైన ఉదయగిరిలో టపాసుల గౌడౌ న్‌లను ఆకస్మికంగా ఉదయగిరి తహసిల్దారు సానా శ్రీనివాసులురెడ్డి తనిఖి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు గౌడౌన్‌లలో టపా సులుఅమ్మకాలు చేసేటప్పుడు ఖచ్చితమైన ప్రభు త్వ నిబంధనలు పాటించాలని సూ చించారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకొని బాణా సంచ అమ్మకాలు జరుపుకో వా లని అన్నారు. బాణాసంచ అమ్మే దుకాణాలు ఖచ్చితంగా ఫైర్‌సెప్ట్ అథార్టి నుండి సర్టిఫికేట్లు పొంది వుం డాలని అన్నారు. అతిక్రమించి అమ్మకాలు జరిపితే వారిపై ప్రభుత్వ పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఆయన తోపాటు ఎస్ఐ జిఅంకమ్మ, అగ్నిమాపక ఎస్ఐ చంద్రమౌళి, కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

## రైస్ మిల్లులో బియ్యాన్ని తనిఖీ చేసిన తహశీల్దార్



**అల్లూరు, అక్టోబరు 19 ప్రభాతవార్త** అల్లూరులోని రైస్ మిల్లులో నిల్వ వున్న బియ్యాన్ని బుధవారం తహశీల్దార్ శ్రీరామకృష్ణ తనిఖీ చేశారు. అల్లూరు చుక్కవానిదిబ్బ రోడ్డులో వున్న శ్రీ లక్ష్మి వెంకటేశ్వర రైస్ మిల్లులో నిల్వ వున్న బియ్యాన్ని పరిశీలించి అక్కడ వున్న సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట సివిల్ సప్లయిస్ అధికారులు బాలాజీసింగ్, విఆర్వోలు సలాం, రంతుల్లా, రెవెన్యూ సిబ్బంది వున్నారు.

## ఆత్మకూరులో జగనన్న టౌన్‌షిప్‌కు సన్నాహాలు

**ఆత్మకూరు, అక్టోబర్19, ప్రభాతవార్త:** ఆత్మకూరు నియోజకవర్గంలో ప్రజలందరికీ ఎంతో సౌలభ్యంగా ఉండేలా జగనన్న టౌన్‌షిప్ కు సన్నాహాలు చేస్తున్నారు. ఈమేరకు బుధవారం ఆత్మకూరు నియోజకరవ్గ శాసన సభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డిని నెల్లూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ వైస్‌చైర్మెన్ టి.బాపిరెడ్డి నెల్లూరు క్యాంప్ కార్యాలయంలో కలిశారు. ఈసందర్భంగా ఆత్మకూరు నుడాలో విలీనం కావడంతో పలు అభివృద్ధి పనులపై చర్చించారు. ప్రలందరికీ సౌలభ్యంగా ఉండలేఆ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జగనన్న టౌన్‌షిప్ కార్యక్రమానికి సంబంధించి దాదాపు 25ఎకరాల అనువైన స్థలం సిద్ధం చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు బాపిరెడ్డి ఎమ్మెల్యేదృష్టకి తెచ్చారు. సుందరవనమైన పార్కులతోపాటు భూగర్భ డ్రైనేజీ , సెంట్రల్ లౌటింగ్ సిసిరోడ్లుతో అందరికీ అనువుగా లే అవుట్‌ను సిద్ధం చేయనున్నట్లు తెలిపారు. దీంతోపాటు నియోజకవర్గంలో నుడా ద్వారా అదనంగా మంజూరైన పక్కా ఇళ్ళ నిర్మాణాల గురించి చర్చించారు. ఈకార్యక్రమంలో ఆయన వెంట అధికారులు పాల్గొన్నారు.

## నందవరంలో చిరుజల్లులు

మర్రిపాడు, అక్టోబర్19, ప్రభాతవార్త: మర్రిపాడు మండలంలో గత కొద్ది రోజుల నుండి భానుడి తాకిడికి ఉక్కిరిబిక్కిరి అవుతున్న మండల ప్రజలకు వరుణుడు చల్లదనాన్ని అందించాడు. బుధవారం సాయంత్రం నందవరం, రాంపల్లి, రామానాయుడుపల్లి , మండల పరిధిలోని పలు గ్రామాల్లో పూర్తిగా అకాశం నల్లటి దట్టమైన మేఘాలతో కమ్ముకొని అక్కడక్కడ చిరుజల్లులు కురిశాయి. దీంతో వృద్ధులు, పిల్లలకు ఈ వర్షం కొంత ఉపశమనాన్ని ఇచ్చింది.

## మసీద్,చర్చిలో పోలంరెడ్డి దినేష్‌రెడ్డి ప్రార్ధనలు



**బుచ్చి అక్టోబర్ 19 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలోని ఖాజనగర్ దర్గాలో,అంబేద్కర్ నగర్‌లోని పిచ్చయ్య పాస్టర్ చర్చలో కోవూరు నియోజవకర్గ టిడిపి ఇన్‌చార్జ్ పోలంరెడ్డి దినేష్‌రెడ్డి ప్రార్ధనలు చేశారు.నాయకులు కార్యకర్తలు ఆయనకు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు టిడిపి హయాంలో మైనార్టీలకు పెద్ద పీట వేయడం జరిగిందని అన్నారు.మాతండ్రి పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి అడుగుజాడలలో



నడుస్తు ప్రజలందరికి అందుబాటులో ఉంటు కోవూరు నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్లమెంటరీ అధికార ప్రతినిధి చెముకుల కృష్ణ చైతన్య,జిల్లా రైతు విభాగం నాయకులు నెల్లూరు ప్రభాకర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ఎం.వి శేషయ్య,జిల్లా బిసి సెల్ కార్యదర్శి బత్తల హరి కృష్ణ,రామానాయుడు,తాళ్ల నరసింహస్వామి, దుగ్గిశెట్టి హరినాద్,సొల్లేటి ప్రభాకర్,రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి షేక్ జాపర్‌భాషా,మైనార్టీ నాయకులు అక్తర్,సర్దార్,షబ్బీర్, బిసి నాయకులు వల్లూరు శ్రీనివాసులు,బండ్ల కొండయ్య, నెల్లూరు దయాకర్‌రెడ్డి, గాదంశెట్టి శ్రీనివాసులు,నారాయణ నరసింహులు,రాజేష్,ఉసురుపాటి ప్రసాద్,వి మాల్యాద్రి,పలువురు టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గోన్నారు.

## అమ్మవారి పొంగళ్లకు హాజరైన మెట్టుకూరి దంపతులు



**కలిగిరి, అక్టోబర్ 19, ప్రభాతవార్త;**కలిగిరి మండలం ముస్తాపురంలో జరిగిన శ్రీ పోలేరమ్మతల్లికి సహస్ర నారికేళఛేదన కార్యక్రమానికి రాష్ట్ర పోలీస్ హౌసింగ్‌కార్పోరేషన్ చైర్మన్ మెట్టుకూరు చిరంజీవిరెడ్డి ఆయన సతీమణి, కలిగిరి మండల అధ్యక్షురాలు మెట్టుకూరు శిరీషారెడ్డిలు హాజరై అమ్మవారి ఆశీస్సులు అందుకు న్నారు.ఈ సందర్భంగా చిరంజీవిరెడ్డి దంపతులు ముందుగా గ్రామంలోని ప్రజలను కలుసుకొని వైయస్ ఆర్ ప్రభుత్వంలో అందుతున్న సంక్షేమ ఫలాలపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అమ్మవారి కార్యక్రమంలో పాల్గొన్న మెట్టుకూరు దంపతులు అమ్మవారికి పూలమాలలు అందజేసి ప్రజలు సుఖసంతో షాలతో ఉండాలని ప్రార్ధించారు.ఈసందర్భంగా గ్రామానికి వచ్చిన అతిదులకు గ్రామ సర్పంచి పోలవరపు సు బ్బానాయుడు సాదరంగా ఆహ్వానించి గ్రామ సమస్యలు వారికి తెలియ జేశారు. అనంతరం మాలేపాటి వెంకి ఇంటిలోజరిగిన పెళ్లిరోజువేడుకల్లో పాల్గొన్నారు. కలిగిరి మండలంలోని వైసిపి నాయకులు వై. సతీష్‌బాబు, చిన్నపరెడ్డి, గోవిందయ్య,క్రిష్ణారెడ్డి పలువురు నాయకులు, వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆత్మకూరులో జాబ్‌మేళా



**ఆత్మకూరు, అక్టోబర్19, ప్రభాతవార్త:** ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డిని బుధవారం జిల్లా ఉపాది కల్పనా అధికారి అందెల సురేష్‌కుమార్ కలిశారు. త్వరలో ఆత్మకూరు పాలి టెక్నిక్ కళాశాల లో ఏర్పా టు చేసే జా బ్‌మేళా గురించి చర్చించారు. ఈసంద ర్భంగా ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి మా ట్లా డుతూ తాను నియో జకవర్గంలో చేప డుతున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో నిరుద్యోగుల నుండి వస్తున్న అర్జీలను పరిశీలించామని, అందుకు ఒక నిరుద్యోగ జాబితాను సిద్ధం చేస్తున్నా మన్నారు. నియోజకవర్గంలో నిరుద్యోగ సమస్య లేకుండా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. జాబ్‌మేళాలో ఎక్కువ కంపెనీలు వచ్చేలా అధిక సంఖ్యలో ప్లేస్‌మెంట్‌లు కలిగేలా చేపట్టాలన్నారు. జాబ్‌మేళాకు విస్తృతస్థాయిలో ప్రచారం నిర్వహించాలన్నారు.

**ఆత్మకూరులో స్కిల్ హబ్ ఏర్పాటు** ఆత్మకూరు పాలిటెక్నిక్ కళాశాలలో స్కిల్‌హబ్‌ను ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలని జిల్లా ఉపాదికల్పనాధికారి కి ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి సూచించారు. వివిధరం గాలకు సంబంధించి నైపుణ్యం పై శిక్షణ ఏర్పాటు చేసి ఉద్యోగాలు కల్పించేలా స్కిల్ హబ్ అందరికీ ఉపయో గపడేలా ఏర్పాటు చేయాలని సూచించారు. ఈసందర్భంగా ఎంప్లాయిమెంట్ అధికారితో పలు విషయాలపై ఎమ్మెల్యే చర్చించారు. ఆయన వెంట అధికారులు పాల్గొన్నారు.

## పాతకక్షలు మనస్సులో పెట్టుకునే వ్యక్తి దారుణ హత్య



**కోవూరు, అక్టోబర్ 19 ప్రభాతవార్త :** కోవూరు పోలీస్‌స్టేషన్ పరిధిలోని నేతాజీనగర్‌లో నివాసం ఉంటున్న గౌస్ మొహిద్దీన్‌ను పాతకక్షలు మనస్సులో పెట్టుకునే అదే ప్రాంతానికి చెందిన కట్టా ప్రసాద్, కట్టా రాములు దారుణంగా హత్య చేశారని రూరల్ డీఎస్పీ హరినాథరెడ్డి తెలిపారు. కోవూరులోని సర్కిల్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 14వ తేది తన భర్త గౌస్ మొహిద్దీన్ కనపడడం లేదని భార్య సలీమ కోవూరు పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కోవూరు ఎస్సై డి. వెంకటేశ్వరరావు డి. వెంకటేశ్వరరావు కేసు నమోదు చేసి ఆచూకీ కొరకు అన్ని కోణాల్లో విచారించారన్నారు. ఈ కేసుపై జిల్లా ఎస్పీ సీహెచ్ విజయరావు ఆధ్వర్యంలో అడిషనల్ ఎస్పీ హిమవతి పర్యవేక్షణలో తన నేతృత్వంలో కోవూరు సీఐ కె. రామకృష్ణారెడ్డి, కోవూరు ఎస్సై డి. వెంకటేశ్వరరావు, ఇందుకూరుపేట ఎస్సై సీహెచ్ వాసు ఒక బృందంగా ఏర్పడి దీనిపై దర్యాప్తు చేపట్టారు. 13వ తేది రాత్రి గౌస్ మొహిద్దీన్ వేగూరు కాలువ పక్కనే ఉన్న ఎర్రతిప్పకు పోయే దారిలో బైక్‌పై కూర్చొని సిగరెట్ తాగుతూ ఉండగా, అదే ప్రాంతానికి చెందిన కట్టా ప్రసాద్, కట్టా రాములు పాతకక్షలను మనసులో పెట్టుకుని కర్రలతో గౌస్ మొహిద్దీన్ తలపై తీవ్రంగా కొట్టారు. అనంతరం గౌస్ మొహిద్దీన్ చనిపోవడంతో అతని మృతదేహాన్ని గోతాములో పెట్టి సమీపంలో ఉన్న వేగూరు కాలువ కల్వర్టులో మృతదేహాన్ని ఉంచి అతని సెల్‌ఫోన్, బైక్‌ను పెన్నానదిపై ఉన్న పాత బ్రిడ్జిపైకి తీసుకువచ్చి రెండిటిని నదిలో పడవేసి పారిపోయారన్నారు. ఈ మేరకు నిందితులు ఇరువురిని బుధవారం అదుపులోకి తీసుకుని కేసు విచారణ చేపట్టి కోర్టులో హాజరు పరచడం జరిగిందన్నారు. కేవలం పాతకక్షలు పెట్టుకునే ఈ హత్య జరిగిందని ఈ సందర్భంగా ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో కోవూరు సీఐ రామకృష్ణారెడ్డి, ఎస్సైలు డి. వెంకటేశ్వరరావు, సీహెచ్ వాసులు ఉన్నారు.

## ఘరానా దొంగ అరెస్టు



**ముత్తుకూరు, అక్టోబర్19, ప్రభాతవార్త:** పగటిపూట,రాత్రి సమయాలలో ఇళ్ళల్లోకి చొరబడి దొంగతనాలకు పాల్పడుతున్న ఘ రానా దొంగను అరెస్టు చేసినట్లు రూరల్ డి.ఎస్.పి హరనాద్‌రెడ్డి అన్నారు. బుధ వారం సర్కిల్‌పరిధిలో విలేఖర్ల సమావేశం ఏర్పాటుచేశాడు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కునంగారి మణి చెడువ్య సనాలకు బానిసై దొంగతనాలకు పాల్ప డడంతో బుధవారం సర్కిల్ సి.ఐ వేమా రెడ్డి,ముత్తుకూరు ఎస్.ఐ శివకృష్ణారెడ్డి ,కృ ష్ణపట్నం పోర్టు ఎస్.ఐ అంజిరెడ్డి,టి.పి గూడూరు ఎస్.ఐ ఇంద్రసేనారెడ్డిలు బృం దంగా ఏర్పడి బ్రహ్మదేవి బస్టాండ్ సెంట ర్‌లో అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించినట్లు ఆయన తెలిపాడు.పోలీసు సిబ్బందిని ఆయన అభినందించారు.

## పశువైద్యశాలను సందర్శించిన కావలి డివిజన్ డిప్యూటీ డైరెక్టర్



**మర్రిపాడు, అక్టోబర్19, ప్రభా తవార్త:** మర్రిపాడు మండల కేంద్రంలోని ప్రాంతీయ పశు వైద్యశాలను ఆశాఖ కావలి డివిజన్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ రమేష్‌నాయుడు సం దర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మం డలంలో జరుగుతున్న పశు సంవర్ధకశాఖ కార్యక్ర మా లపై సమీక్ష నిర్వహించారు. పశుసంవర్ధక కార్యక్రమాల్లో కొన్ని ప్రభుత్వ పథకాలు, వ్యాక్సినేషన్ ,టీకాలు, 12రకాల ఇన్‌పుట్ డెలివరీ ద్వారా రైతులకు అందిస్తున్నామన్నారు. ఇచ్చిన ఇన్‌పుట్ రైతులకు అందుతుందా లేదా సమీక్షించారు. ఎల్‌ఎస్‌డి వ్యాక్సిన్ సరఫఅా చేశా మని ఎంతమందికి ఈ వ్యాక్సిన్ ఉపయోగించారో నని సమీక్షించామన్నారు. ఎల్‌ఎస్‌డి వ్యాక్సిన్ జబ్బు లేదు . అయినా ఈ వ్యాది రాకుండా 5వేల గోట్‌ఫార్ వ్యాక్సిన్ను మంజూరు చేశా మన్నారు. 60శాతం ఎల్‌ఎస్‌డి వ్యాక్సిన్ వాడారని తెలి పారు. పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ ఆదేశాల మేరకు అన్ని సరిహద్దుల్లో పశువుల రవాణాను నిరోధించా మన్నారు. ఈకార్యక్రమంలో ఎడి గురుజయంతి, పశు వైద్యులు , పశువైద్య సహాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గడపగడపకు మన ప్రభుత్వం ఎంతో ఉపయోగకరం



పాటూరు(కోవూరు)అక్టోబర్19 ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహ న్‌రెడ్డి మేదస్సు నుంచి వచ్చిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఎంతో ఉపయోగకరమని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి తెలిపారు. కోవూరు మండలం పాటూరు గ్రామ పంచాయతీలో బుధవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు ప్రభుత్వం ఇంతవరకు ఏమి చేసింది, ఇంకా ఏమి చేయాలని అనే విషయాలను పూర్తిగా తెలుసుకునేందుకు ఎంతగానో ఉపయోగప డిందన్నారు. కేవలం ఈ పాటూరు పంచాయతీకే ఈ మూడు సంవత్సరాల కాలప రిధిలో 12 కోట్ల మేర నిధులు నేరుగా లబ్దిదారుల ఖాతాలో జమకావడం జరిగింద న్నారు. గతంలో ఏ ప్రభుత్వ పథకం కావాలన్నా జన్మభూమి కమిటీల కాళ్ల మొక్కాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. నేటి ప్రభుత్వంలో ఆ పరిస్థితి లేదని, అర్హత ఉంటే పార్టీలకతీతంగా ప్రభుత్వ పథకాలు అందుతున్నాయన్నారు. అదేవిధంగా పిఛన్ల పంపిణీ వ్యవస్థ కూడా భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా 1వ తేది తెల్లవారుజామునే ఇంటికి వెళ్లి పింఛన్ దారుడిని లేపి మరీ వలంటీర్లు పంపిణీ చేయడం ఒక చరిత్ర అన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజల ముంగిటకే పథకాలు ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రికే దక్కిందన్నారు. ఈ సందర్భంగా గడపగడపకు వెళ్లి ప్రభుత్వ పథకాలకు సంబంధించిన కరపత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలోజిల్లా వ్యవసాయ సలహా సలహా మండలి చైర్మన్ డి. నిరంజన్‌బాబురెడ్డి, కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, పడుగుపాడు సొసైటీ చైర్మన్ ఆర్. మల్లికార్జున్‌రెడ్డి, మాజీ సీడీసీ చైర్మన్ సుబ్బారెడ్డి, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఎన్. ప్రసాద్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, మండల పరిషత్ ఉపాధ్యక్షులు నరసింహులురెడ్డి, సాయిలక్ష్మి, గ్రామ సర్పంచ్ బి. శ్రీదేవి,ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కమిటీ సభ్యుడు సుబ్బరాయుడు ఎంపీటీసీ సభ్యులు విజయసేనారెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ లీలాప్రకాష్, ఏఈ జగదీష్, పీఆర్‌ఏఈ పరమేశ్వరలింగం, గృహ నిర్మాణ శాఖ ఏఈ భాస్కర్‌రెడి , ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కమిటీ సభ్యుడు సుబ్బరాయుడు తదితరులు ఉన్నారు. పార్టీ సీనియర్ నేతలు మధుసూదన్‌రెడ్డి, ఆదిరెడ్డి, సుధాకర్, శ్రీధర్, సుధాకర్‌రెడ్డి, వెంకటరమణ్య, కె. ప్రసాద్, కె. మల్లికార్జున, జి. మల్లికార్జునరావు, తదితరులు ఉన్నారు.







## డ్రైవర్‌ను సత్కరించిన జిల్లా ఎస్పీ



**నెల్లూరు కార్పొరేషన్, అక్టోబరు 19, ప్రభా తవార్త:** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా లో విధులు నిర్వర్తించి బదిలీపై వెళుతున్న డ్రైవర్‌ను జిల్లా ఎస్పీ విజయరావు బుధ వారం జిల్లా పోలీసు కార్యాలయంలో అభి నందించి శాలువాతో సత్కరించారు. జిల్లాలో విధులు నిర్వర్తించిన ఎస్పీని, నా సహ చర ఉద్యోగులు, సన్నిహితులను విడిచి వెళుతున్నందుకు భావోద్వేగాలకు గురైన ఏఆర్ హెడ్‌కానిస్టేబుల్ శ్రీనివాసులు మా ట్లాడుతూ ఎస్పీ వద్ద విధులు నిర్వ హిం చడం చాలా సంతోషంగా ఉందని, బది లీపై తిరుపతికి తప్పక వెళ్లవలసినందున వెళుతున్నాని బాధను వ్యక్తపరిచారు. డ్రైవ ర్‌గా ఎస్పీ వద్ద 15 సంవత్స రాలు విధులు నిర్వర్తించినందుకు చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. జిల్లాల విభజనలో భాగంగా బదిలీపై వెళుతున్నానని ఆయన తెలియజేశారు.




## కావలి విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం అభివృద్ధికి కృషి చేస్తా



**కావలి, అక్టోబరు 19 ప్రభాతవార్త** విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. కావలి విక్రమ సింహపురి విశ్వ విద్యాల యంలో ఓపెన్ జిమ్‌ని బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్ర మానికి కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫె సర్ చిలుమూరు శ్రీనివాసరావు అధ్య క్షత వహించారు. ముఖ్యఅతిధులుగా విక్రమ సింహపురి యూనివర్శిటీ ఉపకులపతి జి.యం.సుందరవల్లి, రిజిస్ట్రార్ డాక్టర్ పి.రామచంద్రారెడ్డిలు పాల్గొన్నారు. ఎమ్మెల్యే ప్రతాప్‌కు మార్‌రెడ్డి మాట్లాడుతూ కళాశాలలోని విద్యార్థులు జిమ్‌ను ఉప యో గిం చుకుని ఆరోగ్యం కాపాడుకోవాలన్నారు. ఉపకులపతి జి.యం.సుందరవల్లి మాట్లాడుతూ ప్రతి రోజు ఉద యం, సాయంత్రం జిమ్‌ను ఉపయోగించు కోవాలన్నారు. కళాశాలలోని అన్ని సదుపాయలు వినియోగించుకో వాలన్నారు. మరిన్ని సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. రిజిస్ట్రార్ డాక్టర్ పి.రామచంద్రారెడ్డి మా ట్లాడుతూ విక్రమ సింహపురి యూనివర్శిటీ నెల్లూరు, కావలి మాకు రెండు కళ్లు అన్నారు. కళాశాల అభి వృద్ధికి కృషి చేస్తానన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ చిలుమూరు శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ కళాశాల అబి వృద్ధితో పాటు కంప్యూటర్ కొత్త కోర్సులు, హాస్టల్స్, లైబ్రరీ, జిమ్‌లను అభివృద్ధి చేస్తున్న అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## జాతీయస్థాయి క్యాట్ ఫలితాల్లో శ్రీచైతన్య విద్యార్థుల ప్రతిభ



**నెల్లూరు,అక్టోబరు19 ప్రభాతవార్త-విద్య** జాతీయస్థాయిలో నిర్వహించే క్యాట్ పరీక్షాఫలితాల్లో నగరంలోని స్థానిక వనం తోపు సెంటర్‌లోని శ్రీచైతన్య బ్రాంచ్-1 పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనపరిచారు. ఈ సందర్భంగా ప్రతిభ చూపిన విద్యా ర్థులకు స్థానిక పాఠశాలలో బుధవారం అభినంద కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ వి.కల్పన మాట్లాడుతు జాతీయస్థాయిలో జరిగే ఈ పరీక్షల్లో తమశాఖనుండి 92మంది వి ద్యార్థులు పాల్గొనగా అందులో 51 మంది ప్రథమస్థాయి నుం డి ద్వతీయ స్థాయికి ఎంపిక కావటం జరిగిందన్నారు. మేథమెటిక్స్‌లో 16మంది, ఫిజిక్స్‌లో 13మంది, కెమిస్ట్రీలో 22 మంది, ఎంపిక కావటం తమకెంతో గర్వకారణమన్నారు. ప్రస్తుతం ప్రతిభ చూపిన విద్యార్థులు ద్వితీయస్థాయిలో కూడా సత్తా చాటాలని కోరారు.శ్రీచైతన్య పాఠశాలల ఏజిఎం కొం డారెడ్డి విద్యా ర్థులకు పుష్ప గుచ్ఛాలు అందించి అభినందించారు.ఈ కార్యక్రమంలో డీన్ ఆంజనే యులు, ఒలింపియాడ్ ఇన్‌చార్జ్ విజయమ్మ, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.